జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 14 సంచిక 354 విశాఖపట్నం | బుధవారం 08 సెప్టెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00


# నూతన విద్యా విధానానికి సిద్ధం కావాలి: జగన్

## నాడు-నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై సీఎం సమీక్ష



అమరావతి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: నూతన విద్యా విధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని, ఆ దిశగా అడుగులు ముందుకేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశించారు. నాడు-నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష జరిపారు. రెండో దశ నాడు-నేడు పనుల ప్రగతిపై సమీక్షించారు. పాఠ్య పుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. ముందుగా వేయి స్కూళ్లను అఫిలియేషన్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. అన్ని రకాల స్కూళ్లు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ఈ అఫిలియేషన్‌మీద కూడా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.

**ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే...:**

నాడు - నేడు కింద రెండో విడతలో 12,663 స్కూళ్లు

రూ. 4535.74 కోట్ల ఖర్చుకు ప్రణాళికలు

18,498 అదనపు తరగతి గదులు

మూడో విడతలో నాడు-నేడు కింద 24,900 స్కూళ్లు

దీనికోసం రూ.7821 కోట్ల ఖర్చు అంచనా

రెండో దఫా నాడు- నేడుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశం

నాడు - నేడు పనులకు సంబంధించి సచివాలయంలో ఇంజినీర్లకు శిక్షణ

సుమారు 12వేల మందికి శిక్షణ అందించనున్న అధికారులు

అనంతరం పేరెంట్స్ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు

స్కూళ్ల నిర్వహణ, టాయిలెట్ల నిర్వహణలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్న సీఎం

నాడు నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చుపెట్టిన తర్వాత కచ్చితంగా స్కూళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం

లేకపోతే మళ్లీ పూర్వపు స్థితికి వెళ్లిపోతాయన్న సీఎం

స్కూళ్లలో ఎలాంటి మరమ్మతులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే చేయించడానికి కంటిజెన్సీ ఫండ్ ఒకటి ప్రతి స్కూల్లో ఉంచాలన్న సీఎం

దీనిపై ఎస్ఓపీలను తయారు చేయాలన్న సీఎం

అప్పుడే స్కూళ్లు నిత్యనూతనంగా ఉంటాయన్న సీఎం

**జగనన్న విద్యాకానుకపై సీఎం జగన్ సమీక్ష**

ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయిందని తెలిపిన అధికారులు

కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే ఏడాది పిల్లలు స్కూల్‌కు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్న సీఎం

వచ్చే ఏడాది విద్యా కానుక కింద ఇవ్వనున్న వస్తువులపై సీఎంకు వివరాలు అందించిన అధికారులు

విద్యాకానుక కింద ఇచ్చే వస్తువులు నాణ్యతగా ఉండాలని స్పష్టంచేసిన సీఎం

వచ్చే ఏడాది నుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూ, స్పోర్ట్స్ డ్రస్ మంచి డిజైన్, నాణ్యత ఉండేలా చూడాలన్న సీఎం

స్వేచ్ఛ కార్యక్రమం కింద స్కూళ్లో ఆడపిల్లలకు శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమం **(మిగతా 2లో..)**

# నేడు ఏపీ ఎంసెట్ (ఈఏపీసెట్) ఫలితాలు విడుదల



అమరావతి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఎంసెట్ (ఈఏపీసెట్) ఫలితాలను సెప్టెంబర్ 8న విడుదల చేయనున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎంసెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. education.sakshi.comలో ఫలితాలను చూడవచ్చు. ఇంజినీరింగ్ తదితర కోర్సులకు ఇంతకు ముందు ఏపీ ఎంసెట్ నిర్వహించేవారు. మెడికల్ కోర్సుల ప్రవేశాలకు జాతీయ స్థాయిలో 'నీట్' నిర్వహిస్తుండటంతో మెడికల్ విభాగాన్ని ఎంసెట్ నుంచి మినహాయించారు. మెడికల్‌ను తొలగించినందున ఏపీ ఎంసెట్ ను ఏపీ ఈఏపీసెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)2021 పేరుతో నిర్వహించారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు సంబంధించి ఆగస్టు 20, 23, 24, 25వ తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. వీటి ఫలితాలను నేడు ప్రకటించనున్నారు.



## మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం: సుచరిత

గుంటూరు, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం తీసుకొచ్చినట్లు హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. శాసనసభ, మండలిలో దిశ చట్టాన్ని ఆమోదించి కేంద్రానికి పంపాం.. కేంద్రం ఆమోదించగానే వెంటనే అమలు చేస్తామని పేర్కొన్నారు. దిశ యాప్‌తో ఇప్పటికే చాలామంది మహిళలను రక్షించినట్లు చెప్పారు. దిశ చట్టాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదనే విషయం చంద్రబాబు నాయుడు, లోకేశ్ తెలుసని తెలిపారు. దిశ చట్టాన్ని అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దిశ చట్టం కింద కొన్ని ప్రత్యేకమైన నేరాలు వస్తాయని ముందుగా లోకేష్ తెలుసుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం హయాంలో మహిళల రక్షణ ఏ విధంగా ఉందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు.

## రైతులకు ఆర్థిక ప్రయోజనాల కల్పనే లక్ష్యం: కన్నబాబు



విజయవాడ, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో రైతులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కన్నబాబు అన్నారు. ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. నర్సరీల అభివృద్ధి , రిజిస్ట్రేషన్ , నియంత్రణ అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడా రైతుల కోసం భారీగా ఖర్చు చేశామని చెప్పారు. కొబ్బరి సాగుపై మరింతగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూక్ష్మ సేద్య పరికరాల (డ్రిప్, స్ప్రింక్లర్లు)పంపిణీని అక్టోబర్ 1 నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోర్ల కింద వరి సాగు చేయని, గతంలో ఈ పథకం కింద లబ్ది పొందని రైతులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. జిల్లాల్లో పని చేసే ఉద్యానవన శాఖ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రణాళికలు చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ ఉద్యాన శాఖ సహాయకులుకు పూర్తి స్థాయి సాంకేతిక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రైతులకు డాక్టర్ వైఎస్సార్ తోటబడి శిక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని మంత్రి పేర్కొన్నారు.

# శ్రీవారి భక్తులకు శుభవార్త..

**నేటి నుంచి సర్వదర్శనం పునఃప్రారంభం**



తిరుమల, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. సెప్టెంబర్ 8 నుంచి సర్వదర్శనం పునఃప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 8 ఉదయం 6 గంటల నుంచి సర్వదర్శనం టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలిపింది. రోజుకి 2 వేల చొప్పున సర్వదర్శనం టోకెన్లను జారీ చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. తిరుపతి భూదేవి కాంప్లెక్స్‌లో సర్వరద్శనం టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపింది. అయితే, ప్రస్తుతం చిత్తూరు జిల్లా వాసులకు మాత్రతే సర్వ దర్శంన టోకెన్లు జారీని పరిమితం చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. కరోనా విజృంభణ కారణంగా 6 నెలలుగా సర్వదర్శనాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే.

# ఏపీ ప్రభుత్వంపై మండిపడ్డ ఏపీ హైకోర్టు



అమరావతి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ప్రభుత్వంపై హైకోర్టు మండిపడింది. ఉపాధి హామీ పథకం బిల్లులు చెల్లించక పోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 15 లోగా చెల్లించకపోతే కోర్టు ధిక్కార చర్యలు ప్రారంభిస్తామని హెచ్చరిక జారీ చేసింది. రెండు వారాల క్రితం 494 కేసులలో చెల్లింపులు చేయమని ఆదేశిస్తే కేవలం 25 కేసులలోనే చెల్లింపులు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సర్పంచ్ ఎకౌంట్లోకి వేస్తే వారు కాంట్రాక్టర్‌కి చెల్లించడం లేదని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. వారి వివరాలు ఇస్తే.. వారిపై కూడా కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామని హైకోర్టు తెలిపింది. కొన్ని కేసులలో విచారణ జరుగుతుందని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. విచారణ జరపకుండానే జరుగుతుందని చెబుతూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. రెండున్నరేళ్ల తర్వాత ఇప్పుడు విచారణ ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. విచారణ చేపడితే పిటిషనర్లకు నోటీసులు ఇచ్చారా అని హైకోర్టు ప్రశ్నించింది. రెండున్నరేళ్ల పాటు చెల్లింపులు నిలిపివేస్తే వారి జీవనాధారం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. 20 నుంచి 30 శాతం చెల్లింపులను కట్ చేయడంపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 15 వరకు ఎవరికి ఎంత మొత్తం చెల్లించారో పిటిషనర్, ప్రభుత్వం వివరాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రతిసారీ వాయిదా అడుగుతూ జాప్యం చేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## తాలిబన్ ప్రభుత్వ అధినేతగా ముల్లా మహమ్మద్ హసన్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: తాలిబాన్ల ప్రభుత్వ అధినేతగా ముల్లా మహమ్మద్ హసన్ అఖుంద్ పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. తాలిబాన్ల అత్యున్నత నిర్ణయక మండలి అయిన 'రెహబరీ షురా' ఈ మేరకు ఓ నిర్ణయానికి వచ్చిందని పాక్ మీడియా పేర్కొంది. ముల్లా హసన్ ప్రస్తుతం 'రెహబరీ షురా' కమిటీకి అధినేతగా కీలక పాత్ర వహిస్తున్నారు. ప్రస్తుతం కాందహార్‌లో ఉంటూ వ్యవహారాలు నడిపిస్తున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా ఈ బాధ్యతల్లో ఉన్నారు. 1996 లో ఏర్పడ్డ తాలిబాన్ ప్రభుత్వంలో డిప్యూటీ ప్రధానిగా, విదేశాంగ మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టారు. ఇక డిప్యూటీలుగా ముల్లా అబ్దుల్ ఘనీ బరాదార్, ముల్లా అబ్దుల్ సలామ్ పేర్లు ఖరారయ్యాయి. అయితే వీరి పేర్లను వచ్చే వారం అధికారికంగా ప్రకటించనున్నారు. మరోవైపు తాలిబాన్ వ్యవస్థాపకుడు ముల్లా ఉమర్ కుమారుడు ముల్లా యాఖూబ్‌కు రక్షణ శాఖ అప్పగించనున్నారు. హోంశాఖ మంత్రిగా సిరాజుద్దీన్ హక్కానీని నియమించనున్నారు. ఇక విదేశాంగ మంత్రిగా అమీర్ ఖాన్ ముత్తకీని నియమించనున్నారు.

## డ్రగ్స్ కేసులో ఈడీ దూకుడు..



హైదరాబాద్, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో కీలక నిందితుడుగా ఉన్న కెల్విన్‌ను.. మంగళవారం ఈడీ కార్యాలయానికి విచారణకు తీసుకొచ్చారు. మరోవైపు నటుడు నందును.. కెల్విన్ సమక్షంలో విచారించారు. సుమారు నాలుగు గంటల పాటు విచారించారు. కెల్విన్, అతని మిత్రుడు వాహిద్‌ను కూడా అధికారులు విచారణకు తీసుకొచ్చారు.మొదటి నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న కెల్విన్ చుట్టే కేసు విచారణ సాగుతోంది. కెల్విన్ ఇచ్చిన సమాచారంతో పాతబస్తీకి చెందిన కుదూస్, వాహిద్‌ను కార్యాలయానికి తీసుకొచ్చి విచారిస్తున్నారు. వీరిద్దరూ కెల్విన్‌తో విదేశాల్లో పరిచయం పెంచుకుని, హైదరాబాద్ వచ్చిన తర్వాత డ్రగ్స్ దందా నడిపినట్లు సమాచారం. వీరంతా కలిసి ఏవిధంగా డ్రగ్స్ సరఫరా చేశారు, నగదు లావాదేవీలు ఎలా చేశారు.. అనే కోణాల్లో అధికారులు విచారిస్తున్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,
తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

# ఉన్నతస్థాయి ఉద్యోగమే కాదు కుటుంబము ఎంతో ఉన్నతమే: జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్






చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఉన్నతస్థాయి ఉద్యోగమే కాదు కుటుంబము ఎంతో ఉన్నతమేనని, వ్యక్తిగత స్వేచ్ఛ తో పాటు ధైర్యసాహసాలు అవసరమని, ప్రకాశం జిల్లా ఎస్.పి.మలికాగర్గ్ అన్నారు. చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో,మంగళవారం ఎచీవర్స్ డే వేడుకలు విజయవంతముగా ముగిశాయి. ఎచీవర్స్డే వేడుకల కార్యక్రమములో ప్రకాశం జిల్లా ఎస్.పి.మలికాగర్గ్ ముఖ్య అతిథిగా విచ్చేసి తమ సందేశాన్ని తెలియజేశారు. ఎస్.పి.మలికాగర్గ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు పొందటం ఆనందదాయకమని,ఉద్యోగానికి మరియు తమ కుటుంబానికి సమ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సామాజికజీవనము కూడా వ్యక్తిగత జీవనములో ఎంతో ప్రాధాన్యత వహిస్తున్నదని తెలిపారు. స్త్రీలు ఆర్థిక మరియు ఇతర విషయాలపై కుటుంబవ్యక్తులపై ఆధార పడకుండా, స్వయంనిర్ణయాలను తీసుకొని, తమ కుటుంబం సరియైన మార్గంలో పయనించటానికి తోడ్పడాలని తెలిపారు. ప్రతి వ్యక్తి తగు లక్ష్యాలను నిర్దేశించుకొని, తగిన సమయాన్ని కేటాయించి, లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. పాజిటివ్ థింకింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఎచీవర్స్ డే సందర్భముగా జరిగిన సభలో, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు మరియు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, కళాశాల ప్రధాన ఆచార్యులు వెుయిద వేణు గోపాలరావు లు మాట్లాడుతూ, కరోనా సమయములో కూడా కళాశాల విద్యార్థులు, 70కి పైగా బహుళ జాతి కంపెనీలలో 500కు పైగా ఉద్యోగ అవకాశాలను పొందటం, చాలా ఆనందదాయకమైన విషయమని తెలిపారు. విద్యార్థులు మంచి వార్షిక వేతనాల ప్యాకేజిలను పొందటం, గమనించదగ్గ విషయమని తెలిపారు. విద్యార్థులకు ఆన్ లైన్ పరీక్షలపై ట్రైనింగ్, మరియు క్యాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించటం మరియు ఆధునిక టెక్నాలజిలపై అవగాహన కల్పించటం వలన ఇది సాధ్యమైనదని తెలిపారు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు లయబద్ధమైన చప్పట్లతో జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ కు ఘనస్వాగతం పలికారు. కళాశాల యాజమాన్యం ప్రతినిధులు ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి, మర్యాదపూర్వకంగా అత్యంత ఘనంగా సన్మానించారు. 2021 సం.నందు ప్లేస్ మెంట్ ఆఫర్స్, ఇంటర్న్ షిప్ మరియు గేట్ ర్యాంకులు పొందిన కళాశాల విద్యార్థులకు, ఆఫర్ లెటర్లు, ప్రశంసా పత్రాలు గేట్ ర్యాంక్ కార్డులు, ప్లేస్మెంట్ ఆఫర్స్,అచీవర్స్ పురస్కారాలని, విజేతలుగా విజయం సాధించిన, విద్యార్థిని విద్యార్థులకు, ప్రకాశం జిల్లా ఎస్.పి మలికా గార్గ్ అందజేశారు.. ఈ. కార్యక్రమమునందు కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్లేస్మెంట్ ఆఫర్స్, ఇంటర్న్ షిప్ మరియు గేట్ ర్యాంకులు పొందిన విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## వినాయక చవితి పండుగ పై ఆంక్షలు ఎత్తివేయండి: జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్

చీరాల(ఒంగోలు),సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: వినాయక చవితి ఉత్సవాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, ఏవిధమైన ఆంక్షలనువిధించరాదని, హిందువులు దశాబ్దాలుగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకొంటున్న తొలిపండుగ వినాయక చవితి ఉత్సవాలపై, రాష్ట్ర ప్రభుత్వం కరోనా బూచిని చూపిస్తు, ఆంక్షలను విధించడం అనేది, మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉందని, జిల్లా కార్యదర్శి కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్ అన్నారు. మంగళవారం వినాయక చవితి పై నిషేధం ఎత్తివేయాలని, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, ఆర్ ఐ శ్రీకాంత్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గూడూరు శివరామప్రసాద్ మాట్లాడుతూ, సినిమా హాళ్ళకు, విద్యా సంస్థలకు, ప్రభుత్వ, ప్రైవేటు సమావేశాలకు, రాజకీయ ఊరేగింపులకు, ఇతర మతాలకు చెందిన పండుగలు, ఉత్సవాలకు అడ్డంకులు లేనప్పుడు కరోనా పేరుతో వినాయక చవితి ఉత్సవాలకు మాత్రమే, ఆంక్షలను విధించడమనేది హిందువుల పట్ల, హిందువుల మత విశ్వాసాలపట్ల వివక్షత చూపించడమేనని, వినాయక చవితి ఉత్సవాల పట్ల హిందువులకు గల సెంటిమెంట్లను గౌరవించి, వాటిని తగు జాగ్రత్తలతో నిర్వహించుకుంటూ, ఏవిధమైన ఆంక్షలు లేకుండ అనుమతినిస్తూ, అవసరమగు సహకారాన్ని అందించాలని ప్రభుత్వానికి జనసేన పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరిచర్ల అశోక్ కుమార్, పాలవలస శ్రీనివాస్, గొర్ల రఘురామ్, సారిక దిలీప్ కుమార్, వావిలపల్లి రవి,నిద్దాని నవీన్ కుమార్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురపై దీదీ కన్ను



కోల్ కత్తా, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ మంచి దూకుడు మీద ఉన్నారు. ఈ ఊపుతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపాను గద్దె దించేందుకు హస్తిన కేంద్రంగా పావులు కదుపుతున్నారు. ఇప్పుడు ఆమె చూపంతా జాతీయ రాజకీయాలపైన ఉంది. విపక్షాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి మోదీని అడ్డుకోవడమే ధ్యేయంగా మమతా బెనర్జీ పని చేస్తున్నారు. బెంగాలేతర రాష్టాల్లో బలమైన ప్రాంతీయ పార్టీలతో భాజపాను మట్టి కరిపించాలన్న తలంపుతో ఉన్నారు. అదే సమయంలో పార్టీని విస్తరించాలని వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా బెంగాల్ కు సమీపంలో ఉన్న ఈశాన్య భారతంలోని త్రిపురపై దృష్టి కేంద్రీకరించారు.సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ముందు ముందు అంటే 2023 ఫిబ్రవరిలో ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈలోగా అన్ని అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. త్రిపురలోని అధికార భాజపా, ప్రధాన విపక్షమైన సీపీఎం రెండూ మమతా బెనర్జీ పార్టీ అయిన టీఎంసీకి బద్ధ శత్రువులే. ఈ రెండు పార్టీలను దెబ్బతీయడం ఆమె లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా అంతే. ప్రస్తుతం త్రిపురలో భాజపా ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్ పాలన సాగిస్తున్నారు. 2018 ఎన్నికల్లో మొత్తం 60 సీట్లకు భాజపా 36, దాని మిత్ర పక్షం ఐపీఎఫ్ టీ (ఇండీజినియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) 8, సీపీఎం 16 సీట్లు సాధించాయి. కాంగ్రెస్ కు రిక్తహస్తమే ఎదురైంది. వాస్తవానికి టీఎంసీదే అదే పరిస్థితి. 24 చోట్ల పోటీచేసిన టీఎంసీ ఒక్క చోటా గెలవలేదు. ఆ పార్టీ సాధించిన ఓట్ల శాతం కేవలం 0.3 శాతం మాత్రమే. ఈ గణాంకాలు చూసినప్పుడు మమతా బెనర్జీ నేల విడిచి సాము చేస్తుందన్న అభిప్రాయం కలగక మానదు.ఒక్క శాతం ఓట్లు కూడా సాధించని పార్టీ 43.59 శాతం ఓట్లు సాధించిన భాజపాను, 42.22 శాతం ఓట్ల శాతం గల సీపీఎం ను ఎలా నిలువరించగలదన్న సందేహం కలగక మానదు. కానీ మమతా బెనర్జీ లెక్కలు, అంచనాలు వేరే విధంగా ఉన్నాయి. భాజపాకు మిత్రపక్షమైన ఐపీఎఫ్ టీ తో ఇటీవల కాలంలో సరిపడటం లేదు. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలసి పోటీ చేసే పరిస్థితి లేనేలేదు. దాని వల్ల రెండు పార్టీలు దెబ్బతింటాయి. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరల పెరుగుదలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇక జాతీయస్థాయిలో నిర్వీర్యమైన సీపీఎం ఇక్కడా చతికిల పడిందని, క్రమంగా భాజపా గ్రాఫ్ దిగజారుతుందని, హస్తం పార్టీకి అసలు అస్థిత్వమే లేదని, ఈ పరిస్థితుల్లో కష్టపడి పనిచేస్తే అగర్తల అధికార పీఠాన్ని అందుకోవడం అసాధ్యమేమీ కాదని మమతా బెనర్జీ అంచనా. అందుకు త్రిపుర బాధ్యతను స్వయంగా తన మేనల్లుడు, లోక్ సభ సభ్యుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీకి మమతా బెనర్జీ అప్పగించారు. ఆగస్టు 2న అగర్తలలో ఆయన పర్యటించిన తరవాత ఏడుగురు నాయకులు పార్టీలో చేరారు. వారిలో కొందరు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. మరికొందరు భాజపా, సీపీఎం శాసనసభ్యులు తమతో 'టచ్'లో ఉన్నారని అయితే తాము తొందర పడదలచుకోలేదని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. బెంగాల్ విద్యామంత్రి బ్రత బసు, న్యాయ మంత్రి మోలో ఘటక్ , ఎంపీలు డెరెక్ ఒబ్రెయిన్ తదితరులు త్రిపురపైనే దృష్టి కేంద్రీకరించారు. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నాయకత్వంలోని ఓ బందం పార్టీకి గల అవకాశాలపై అధ్యయనం చేసేందుకు ఇటీవల అగర్తల వెళ్లగా కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించా రంటూ వారిని అరెస్టు చేశారు. అభిషేక్ బెనర్జీ కాన్వాయ్ పైనా దాడి జరిగింది. ఓటమి భయంతో కాషాయ సర్కారు ఇలా దుందుడుకు వ్యవహరిస్తోందని, తమ విజయానికి ఇదే సంకేతమని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. మున్ముందు ఏం జరుగుతందో చూడాలి.

# ముఖ్యమంత్రి జగన్‌కి, టిడిపి చీరాల నియోజకవర్గ ఇంఛార్జ్: యడంబాలాజీ బహిరంగ లేఖ

**వినాయకఉత్సవాలకు అనుమతి ఇవ్వకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**

**ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే నిషేధించడం దురుద్దేశపూరితం, సాంప్రదాయ విరుద్ధం**



చీరాల(ఒంగోలు),సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి..తెలుగుదేశం పార్టీ ,చీరాల నియోజకవర్గ ఇంఛార్జ్ యడం బాలాజీ బహిరంగ లేఖ..., వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం సంస్కృతి, సంప్రదాయంగా వస్తున్నది. దేశవ్యాప్తంగా జరుగుతున్నది. ఏ రాష్ట్రంలోనూ ఈ ఉత్సవాలను నిషేధించలేదు. తెలంగాణలో కూడా నిషేధించలేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే నిషేధించడం దురుద్దేశపూరితం, సాంప్రదాయ విరుద్ధం. ఎందుకు ఈ సాంప్రదాయ విరుద్ధ చర్యకు ఆదేశాలిచ్చారు? మీ నిర్ణయం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. వై.ఎస్ వర్ధంతి సభలు ఇడుపులపాయతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. స్కూళ్లు ప్రారంభించవద్దని పిల్లల తల్లిదండ్రులు, మేధావులు, మీడియా చర్చల్లో విజ్ఞప్తులు చేసినా.. అవి పక్కన పెట్టి స్కూళ్లు ప్రారంభించారు. కరోనా ఉన్నా మద్యం షాపులు ప్రారంభించారు. మద్యం షాపుల వద్ద పెద్ద ఎత్తున గుమికూడుతున్నా ఇప్పుడు కూడా పట్టించుకోవడం లేదు. వీటన్నింటికీ లేని ఆంక్షలు వినాయక ఉత్సవాలకు ఎందుకు పెట్టారు? ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజల్లో నిరసన వ్యక్తమవుతున్నది. పన్నుల పెరుగుదల, మద్యం , ఇసుక రేట్లు పెరుగుదల, రోడ్లు, మహిళలపై అత్యాచారాలు, రీనోటిఫికేషన్, సీపీఎస్, పీఆర్సీ, మైనింగ్ దోపిడీ కుంభకోణాలపై జరుగుతున్న చర్చలు, నిరసనల్ని పక్కదారి పట్టించేందుకే వినాయక ఉత్సవాలను రద్దు చేశారు. మత, కుల, ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్టు మీ మతతత్వాన్ని తెలుగుదేశానికి అంటగట్టే కుట్ర చేస్తున్నారు. జాతీయోద్యమంలోనే వినాయక ఉత్సవాలలో మతాలకు అతీతంగా అన్ని మతాల వారు పాల్గొన్నారు. కాబట్టి మీరు స్వార్థ రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, ఈ ఉత్సవాలకు అనుమతి ఇవ్వకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. ప్రజాకాంక్ష మేరకు తెలుగుదేశం పార్టీ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, 10-09-2021న మా నియోజకవర్గంలో వినాయక ఉత్సవాలు జరుపుతుందని తెలియజేస్తున్నామని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంఛార్జ్ యడం బాలాజీ అన్నారు.

## సరివి మొక్కలు నాటే విషయంలో తీరప్రాంతంలో వివాదం



వేటపాలెం, సెప్టెంబర్ 7 (ప్రజాపాలన):మండల పరిధిలోని రామాపురం వద్ద సరివి మొక్కలు నాటే విషయంలో కటారివారి పాలెం, రామాపురం గ్రామాల ప్రజలకు స్థలవివాదం ఏర్పడింది. తీర ప్రాంతంలో నివసించే మత్యకార గ్రామాల ప్రజలు రిజర్వు ఫారెస్టుకు చెందిన భూములలో సరివి మొక్కలు నాటి పెద్దవైన తరువాత వాటిని కొట్టి విక్రయించి గ్రామ నిధులుగా ఉంచటం పరిపాటి. ఈ నెపద్యంలో కటారి వారిపాలెం గ్రామస్తులు రామాపురం గ్రామ పరిదిలోని భూములలో బోర్లు వేసి భూమిని దున్ని మొక్కలు వేసే ప్రయత్నం చేయుచుండగా రామాపురం గ్రామస్తులు స్థానిక తహశీల్దార్కు తమ గ్రామ పరిధిలో కటారివారిపాలెంకు చెందిన వారు అక్రమంగా బోర్లు వేసి భూమిని దున్ని సరివి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేయటంతో ఆ మేరకు తహశీల్దార్ కె. సంధ్యశ్రీ పోలీసువారి సమాచారం అందించడంతో డియస్పి శ్రీకాంత్, రూరల్ సిఐ ఎం రోశయ్య తమ సిబ్బందితో వచ్చి కటారివారిపాలెం వారిని పనులు చేయవద్దని చెప్పటంతో కటారివారిపాలెంకు చెందిన మహిళలు పోలీసులతో వివాదానికి దిగినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆర్డీవో ప్రభాకర రెడ్డి హుటాహుటిన అటవి శాఖాధికారులతో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా ఆయన మత్యకారులు తమ సంఘాల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలిసికొనేందుకు పోన్ లో తహసిల్దారు. రెవిన్యూ ఇన్స్పెక్టరు, సర్వేయరు సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవటంతో అందిన సమాచారం మరకు వివరించటడమైనది..

## గడువులో ఇక మూడు రోజులే మిగిలాయి: లోకేష్



విజయవాడ,సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: దళిత బిడ్డ రమ్యని నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష ఎప్పుడు వేస్తారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. నిందితుడికి శిక్ష విధించడంపై తాము ఇచ్చిన గడువులో ఇక మూడు రోజులే మిగిలాయని ఆయన గుర్తు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దిశ చట్టం ద్వారా ముగ్గురికి ఉరి శిక్ష, 20 మందికి కఠిన జైలు శిక్ష పడిందంటూ మహిళలను.. హోంమంత్రి సుచరిత మోసం చేస్తున్నారని ఆరోపించారు. దిశ చట్టంతో ఉరి శిక్ష పడ్డ వారి పేర్లు బయట పెట్టే దమ్ము జగన్ రెడ్డికి ఉందా.. అంటూ సవాల్ విసిరారు. దిశ చట్టానికి ప్రచారం పేరుతో సొంత మీడియాకి యాడ్స్ ఇచ్చుకొని రూ.30 కోట్లు కొట్టేశారన్నారు. అదే నిధులను పోలీసు వ్యవస్థ బలోపేతానికి వినియోగించి ఉంటే పరిస్థితి కొంతయినా మెరుగుపడేదని లోకేష్ పేర్కొన్నారు.

## నూతన విద్యా విధానానికి సిద్ధం కావాలి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబరు మధ్యంతరంలో కార్యక్రమం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామన్న అధికారులు

ఈ సమీక్షా సమావేశాంలో పాఠశాల విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వ శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, పాఠశాల విద్యాశాఖ సలహాదారు ఏ మురళీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (ఎస్‌సీఈఆర్‌టీ) బి ప్రతాప్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పోటీకి దూరంగా చంద్రబాబు..?



తిరుపతి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు ఇపుడు కొడుకు లోకేష్ గురించి ఆలోచిస్తున్నారు. ఆయన ఒక విధంగా పుత్ర ప్రేమతో నిండా మునిగారు. తన తరువాత లోకేష్ సీఎం కావాల్సిందే అన్నది చంద్రబాబు మార్క్ ఫిలాసఫీ. ఈ విషయంలో లోకేష్ ఎవరికంటే తక్కువ అన్నది బాబు వాదన. ఇంత పెద్ద పార్టీలో తన వారసుడి కంటే కూడా సీఎం పదవికి వేరే అర్హులు లేరని కూడా చంద్రబాబు గట్టిగా భావిస్తున్నారు. అందుకే ఆయన లోకేష్ కోసం ఏం చేయాలన్నా కూడా రెడీ అంటున్నారు. ఇక చంద్రబాబు వ్యూహాలు అన్నీ కూడా లోకేష్ చుట్టూనే తిరగడం విశేషం.కుప్పం పేరు వింటే చంద్రబాబు అన్న మాట కూడా ఠక్కున గుర్తుకు వస్తుంది. చంద్రబాబు తొలిసారిగా 1989లో అక్కడ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత వరసబెట్టి మరో ఆరు సార్లు కుప్పం నుంచి బాబు గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు, ప్రధాన ప్రతిపక్ష నేతగా కూడా రాణిస్తున్నారు. ఒక విధంగా నారా ఫ్యామిలీకి కుప్పం అచ్చి వచ్చినదని చంద్రబాబు సెంటిమెంట్. అందుకే భావి ముఖ్యమంత్రి లోకేష్ జాతకం మారాలంటే కుప్పం ఎమ్మెల్యేగా ఆయన గెలిచి తీరాలని చంద్రబాబు అనుకుంటున్నారుట.ఇక మరో వైపు కొడుక్కి కుప్పం ఇస్తే చంద్రబాబు సంగతేంటి అన్న ప్రశ్న వస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయను అంటున్నారుట. కుప్పం ఇక మీదట ఏలమంటూ లోకేష్ కి ఇచ్చేసిన చంద్రబాబు తాను పోటీ చేయకుండా కేవలం పార్టీ ప్రచారానికే పరిమితం అవుతారని అంటున్నారు. అలా చేయడం వల్ల పార్టీ గెలుపు సాధ్యమవుతుందని తలపోస్తున్నారు. అదే నేపథ్యంలో జనాల్లో కూడా తాను పోటీ చేయలేదు అంటే ముఖ్యమంత్రి పదవి కంటే రాష్ట్ర ప్రయోజనాలు తనకు ముఖ్యమని చెప్పుకుని సానుభూతి పొందవచ్చునని వ్యూహ రచన చేస్తున్నారుట.సరే చంద్రబాబు మార్క్ పాలిటిక్స్ ఓకేగానే ఉంది. కొడుక్కి సీటు చూపిస్తారు. అసెంబ్లీ లోపలికి పంపుతారు. కానీ చంద్రబాబు పోటీ చేయకుండా ఉంటే క్యాడర్ గట్టిగా నిలబడి వర్క్ చేస్తుందా అన్నదే డౌట్. ఇక చంద్రబాబు పోటీకి దూరం అంటే ఓటమి భయమన్న సంకేతాలు కూడా వెళ్తాయని కూడా పార్టీ నాయకులు అంటున్నారు. మరో వైపు లోకేష్ ని ముందు పెట్టి చంద్రబాబు తప్పుకుంటే పార్టీ పుట్టె మునగడం ఖాయమని కూడా హెచ్చరించేవారూ ఉన్నారు. అయితే చంద్రబాబు ఇపుడు లోకేష్ గురించే ఆలోచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో తన కొడుకు ఓడి వాడకూడదు, ఎమ్మెల్యే కావాల్సిందే. పార్టీ గెలిస్తే ఆ తరువాత ఎమ్మెల్సీగా అయినా తాను గెలిచి ముఖ్యమంత్రి కావచ్చు అన్నది చంద్రబాబు ప్లాన్ గా ఉందిట. చూడాలి మరి ఇది ఎంత వరకూ వర్కౌట్ అవుతుందో

## సెప్టెంబర్ 27న భారత్ బంద్ జయప్రదం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కమిటీ పిలుపు




ఏలూరు, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 27న సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఐ. ఎఫ్. టి. యు. రాష్ట్ర అధ్యక్షుడు పి. ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరులో ఐ. ఎఫ్. టి. యు. రాష్ట్ర కమిటీ సమావేశం జరుగుతున్న సందర్భంగా పి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా రైతు సంఘాలు భారత బందుకు పిలుపునిస్తే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పూర్తి మద్దతు తెలియజేశాయని ప్రసాద్ అన్నారు భారతదేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలనీ,కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ బిల్లును, కార్మిక చట్టాల సవరణను, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ భారత్ బంద్ జరుగుతున్నదని ఆయన వివరించారు. ఈ బందులో రైతాంగం తోపాటు కార్మికవర్గం భుజం కలిపి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోలారి, సహాయ కార్యదర్శులు జె. వెంకటేశ్వర్లు, ఆర్. హరికృష్ణ, కోశాధికారి యు.వెంకటేశ్వరరావు(యు.వి), రాష్ట్ర కమిటీ సభ్యులు జి.భారతి, కె.వి.రమణ, బద్దా వెంకట్రావు, కాకర్ల అప్పారావు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## పీహెచ్ సి కి వెళ్లే రోడ్డు కి మోక్షం



బంటుమిల్లి సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ఆసుపత్రి చైర్మన్ అర్జా రాంకీ రోడ్ మరమ్మతులకు శ్రీకారం చుట్టారు వైసిపి నాయకులు మట్ట నాగబాబు ఇటు క రద్దు ఉచితంగాగా అందించడంతో జెసిబి సహాయంతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు ఎమ్మెల్యే జోగి రమేష్ సహకారంతో స్థానిక వైసిపి నాయకులు సూచనలు సలహాల మేరకు ఆసుపత్రి నీ వివిధ అభివృద్ధి తో పాటు ఊరిలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కరిస్తామని రాం కి అన్నారు స్థానిక శాసనసభ్యులు జోగి రమేష్ ఇటీవల చైర్మన్ గా ప్రకటించిన కొద్దికాలంలోనే ఆసుపత్రి డెవలప్మెంట్ కొరకు కృషి చేస్తున్న చైర్మన్ రాంకీ ని వైద్య సిబ్బంది తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు చేపడతామని ఆయన అన్నారు చాలా కాలం నుండి రోడ్డు సౌకర్యం లేక ఆస్పత్రికి వెళ్లే రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా విషయం విధితమే ముందు ముందు ప్రజలు చైర్మన్గా నాకు సహాయ సహకారాలు అందించాలని మన వి చేశారు యువ నాయకులు మద్దాల నరేష్ సీనియర్ మాజీ ఏ ఎస్ ఐ మద్దాల నారాయణ గ్రామ పార్టీ అధ్యక్షుడు బో లా రాము సుబ్బయ్య ఓరుగంటి హరికృష్ణ రమేష్ వల్లూరు సాయి బాలాజీ జై కొట్టి సీతయ్య తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

## కరోనాను తరిమి కొట్టాలంటే ప్రతిఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలి

**కారంపూడి పంచాయతీ కార్యదర్శి బొగ్గవరపు. కాశీవిశ్వనాథం**



కారంపూడి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నివారణకు ప్రతిఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బొగ్గవరపు. కాశీవిశ్వనాథం అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో అయినా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు గల వారికీ కరోనా వ్యాక్సిన్ పొందే అవకాశం కల్పించిందని స్థానిక పిహెచ్ సి వైద్య అధికారి బాలకిషోర్ నాయక్ పర్యవేక్షణలో సచివాలయం1, 2 ల వద్ద వైద్య సిబ్బంది వ్యాక్సిన్ అందిస్తున్నారని అయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని వ్యాక్సిన్ పోంది కరోనా బారి నుంచి కాపాడుకోవాలని అయన అన్నారు. థర్డ్ వేవ్ ముంచుకోస్తున్న తరుణంలో ప్రజలు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వ్యాక్సిన్ తో పాటు ప్రతిఒక్కరు ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో తప్పక మాస్క్ ధరించాలని, సామజిక దూరం పాటించి శానిటైజర్ ద్వారా చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కరోనా నివారణకు కృషి చేస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా అయన కోరారు.

## పల్నాటి బ్రహ్మనాయుడు కోడలు మాంచాలమ్మా దేవాలయం నిర్మాణానికి శ్రీకారం

**ముందుకొచ్చిన డి.వి టౌన్ షిప్ యజమాని డి. వి. వెంకటేష్**



కారంపూడి, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: పౌరుషల పురిటిగడ్డ పల్నాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యమపూడి. పల్నాడు రాజ్యానికి మంత్రిగా పనిచేసిన బ్రహ్మనాయుడు కోడలు మాంచాలమ్మా పల్నాటి యుద్ధం సమయంలో మామ బ్రహ్మనాయుడు తో పాటు భర్త బాలచంద్రుడిని ప్రోత్సాహించిందని చరిత్ర చెపుతుంది. అలాంటి మాంచాలమ్మా శీల కారంపూడిలోని పేటసన్నేగండ్ల పరిధిలోగల మిట్టమీద ఆంజనేయ స్వామి గుడి ఏరియాలో ముళ్లపొదల్లో ఉంది. దీనిని గుర్తించిన డివి టౌన్ షిప్ యజమాని డి. వి. వెంకటేష్ పల్నాటి చరిత్రలో ముఖ్యమైన మాంచాలమ్మా చరిత్రను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇక్కడ దేవాలయ నిర్మాణానికి అయన ముందుకు వచ్చారు. అయన చేస్తున్న కార్యక్రమనికి మరికొందరు మద్దతూ పలికారు. మంగళవారం మాంచాలమ్మా శీల ఉన్న ప్రాంతంలో ముళ్ల కంపలను తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించి మాంచాలమ్మా తల్లి దేవాలయ నిర్మాణనికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డివి మాట్లాడుతూ పల్నాటి చరిత్రను వెలుగులోకి తీసుకొనిరావాలనే ఉద్దేశంతోనే బ్రహ్మనాయుడు కోడలు పలానాటి బాలచంద్రుడు సతీమణి అయినా మాంచాలమ్మా దేవాలయ నిర్మాణానికి పునుకున్నట్లు అయన తెలిపారు. త్వరలోనే వేదపండితులను సంప్రదించి ఈ ప్రాంతంలో దేవాలయం నిర్మాణ పనులు పూర్తయ్యేలా కృషిచేస్తానని అయన అన్నారు. ఇదిఇలా ఉండగా డివి మిట్టమీద ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో రాములవారి దేవాలయ నిర్మాణానికి కూడా ఎంతగానో కృషిచేశారు. దైవభక్తి విషయంలో ఆయన చూపిస్తున్న చొరవను మండల ప్రజలు పల్నాటి వాసులు అభినందిస్తున్నారు.

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




ఏలూరు, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు సేవా మూర్తి మాజీ ఎం సి వైస్ చైర్మన్ లింగి శెట్టి శశి కుమార్ వారి ధర్మపత్ని సత్యవాణి శ్రీ పర్యావరణానికి కాంక్షిస్తూ ఎనిమిదేళ్లుగా ఏలూరు నగర ప్రజలకు ఉచితముగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నారు ఈనెల తొమ్మిదో తేదీన ఏడు గోలీల సెంటర్ దాసాంజనేయ స్వామి కోవెల వద్ద సుమారు 5000 మంది కి. వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నట్లుగా శశి కుమార్ తెలిపారు ప్రతిమలు పాటు వ్రతకల్పం బుక్కు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు ఏలూరు నగర ప్రజలు శశి కుమార్ వారి ధర్మపత్ని సత్య వాణి శ్రీ వారి కుటుంబ సభ్యులను వివిధ రాజకీయ నాయకులు వారి అభిమానులు వారి సేవలు మరువలేనివని కొనియాడారు అభినందించారు

## గోపి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో డా.గోపి రెడ్డి సుస్మిత రెడ్డి జన్మదిన వేడుకలు



నరసరావుపేట, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: గోపి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి డాక్టర్ సుస్మిత రెడ్డి జన్మదిన వేడుకలను క్రిస్టియన్ పాలెం లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఐదవ వార్డు లోని క్రిస్టియన్ పాలెం లో సుస్మిత రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పేదలకు కూరగాయల పంపిణీ చేశ 100 మంది మహిళలకు కూరగాయల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు పంగులూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి సుస్మిత రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2014 లో లో మన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారంలో అనారోగ్య కారణాల వల్ల ఇబ్బందిగా ఉన్న తరుణంలో నేనున్నానంటూ ముందుకు వచ్చిన గోపిరెడ్డి సుస్మిత రెడ్డి తన భుజాలపై భారాన్ని వేసుకునే సుమారు 16వేల ఓట్లతో ఘన విజయం సాధించారని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెనక ఉండి సహాయ సహకారాలు అందిస్తూ పార్టీలో సూచనలు సలహాలు ఇస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ జయరావు, జంగాల .ఖాదర్, కొండ రాజేష్, బంక సుబ్బారావు, కంభంపాటి ప్రసాదు, బొమ్ము బాబురావు తదితరులు పాల్గొన్నారు ...

## బహుజన సమాజ్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా కాకాని కోటేశ్వర రావు



నరసరావుపేట, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: బహుజన్ సమాజ్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ గా రొంపిచర్ల మండలం అలవాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్‌లి లిసీనియర్ నా యకులు కాకాని కోటేశ్వరరావుట కోటిఊ ని నరసరావుపేట బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీలి లినియోజకవర్గ కోఆర్డినేటర్‌లి గా జిల్లా ఇంచార్జ్ బుదాలబాబురావు నియమించారు. ఈ సందర్భంగాలి బాబు రావు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ గ్రామ గ్రామన విస్తరింపజేసి సోదరి కుమారి మాయావతి ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. కొత్త గా నియమింపబడిన కోటేశ్వరరావు కి అభినందనలు తెలియజేశారు. కోటి మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ వర్గాల అంతా ఏకమై పార్టీని బలపరిచే మనువాద రాజకీయ పార్టీలను మొట్టు పెడతామని అంబేద్కర్ కలగన్న బహుజన్ రాజ్యం సాధిస్తావని కుమారి మాయావతి ప్రధానమంత్రి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం అధ్యక్షులు పున్నయ్య యాదవ్, నరసరావు పేటమండల అధ్యక్షులు ప్రత్తిపాటి మరి దాస్ , బివిఎఫ్ నాయకులు ఆలూరి మోజేష్, ఆలూరు మోషే తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు: స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్



నరసరావుపేట, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛ ఆంధ్రా కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా వైఎస్సార్సీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సాతులురి సుజాత పాల్ . మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ డైరెక్టర్ పదవి ఇచ్చారని అన్నారు. ఈ డైరెక్టర్ పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారులి



## ఆరోగ్యశ్రీ పరిధిలోకి విష జ్వరాలు

విశాఖపట్నం: రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి విష జ్వరాలను సీఎం జగన్ చేర్చారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు. జిల్లాలో 462 డెంగ్యూ, 31 చికెన్ గున్యా, 708 మలేరియా కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరగకుండా, ప్రజలు చికిత్స పరంగా ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారని నాని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో విషజ్వరాలు ఎక్కువగా నమోదవుతున్నందున దగ్గర అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తం అయిందన్నారు. ఎక్కువ కేసులు ఉన్నచోట స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విష జ్వరాలను గుర్తించడానికి రెగ్యులర్‌గా సర్వే జరుగుతుందన్నారు. టెస్ట్ ఎక్విప్ మెంట్, మందులు సిద్ధంగా ఉంచాలని అధికారులకు చెప్పామన్నారు. మిగతా జిల్లాల కంటే విశాఖ జిల్లాలో విషజ్వరాలు కాస్త ఎక్కువగా ఉన్నాయని మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 08, సెప్టెంబరు 2021

# సాగుతున్న మోదీ జైత్రయాత్ర

భారత దేశ రాజకీయాల్లో అధికారాన్ని చేపట్టిన తర్వాత 20 సంవత్సరాలు నిరాఘాటంగా తొలుత ముఖ్యమంత్రిగా, తర్వాత ప్రధానమంత్రిగా అధికారంలో ఉన్న రాజకీయ నాయకుడు నరేంద్రమోదీ తప్ప మరొకరు లేరు. ప్రపంచంలో సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న నాయకుడు కూడా మోదీయే. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 13 సంవత్సరాలు గుజరాత్ ప్రజలు ఆయనను తమ ప్రియతమ ముఖ్యమంత్రిగా ఆదరించారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఏడేళ్లుగా దేశ ప్రజల అభిమాన ప్రధానమంత్రిగా ఆయన ఆదరాభిమానాలు చూరగొంటున్నారు. ఇవాళ ప్రపంచ నేతల్లో అత్యధిక ప్రజాదరణ పొందిన నేత నరేంద్రమోదీ. తాజాగా అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో 70 శాతం రేటింగ్స్ సాధించి అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, జర్మనీ ఛాన్సిలర్ ఏంజిలా మెర్కిల్ కన్నా ప్రజల్లో ఎక్కువ ఆమోదయోగ్యత పొందిన నాయకుడు మోదీ. నిజానికి భారత దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా గుర్తింపు పొందిన ఇందిరాగాంధీ, ఆమె తనయుడు రాజీవ్ గాంధీ కూడా అధికారంలో మోదీ రికార్డును అధిగమించలేకపోయారు. వారెవరికీ ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన అనుభవం లేదు. ప్రాంతీయ పార్టీ నేతల్లో రెండు దశాబ్దాలకు పైగా ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన ఘనత పశ్చిమబెంగాల్‌లో జ్యోతిబసు, సిక్కింలో పవన్ చామ్లింగ్, ఇప్పుడు ఒడిషాలో నవీన్ పట్నాయక్‌కు దక్కితే, వారి తర్వాత 9 సంవత్సరాలు వరుసగా ముఖ్యమంత్రి పదవి నిర్వహించే అవకాశం చంద్రబాబుకే దక్కింది. కరుణానిధి 1969%--%2011 మధ్య దాదాపు 20 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ వరుసగాఎప్పుడూ అధికారంలో లేరు. జయలలిత, ఎన్టీఆర్ లాంటి సంచలన రాజకీయనాయకులు కూడా ముఖ్యమంత్రి పదవిలో ఉండగా తాము పోటీ చేసిన నియోజకవర్గాల్లో ఓడిపోయిన చరిత్ర ఉన్నది. వీరెవ్వరికీ ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం రాకపోగా జాతీయ రాజకీయాల్లోకి కూడా రాలేకపోయారు. ఒక్క మోదీకే ప్రతి ఎన్నికల్లో పోటీచేసి గెలిచి, ముఖ్యమంత్రి పదవి నుంచి ప్రధానమంత్రి పదవి వరకుచేరుకున్న అపూర్వ చరిత్ర ఉన్నదని చెప్పుకోవచ్చు. మూడు దశాబ్దాలుగా దేశం ఎదుర్కొంటున్న అస్థిరతకు స్వస్తి చెప్పి పూర్తి మెజారిటీతో ఆయన ఢిల్లీలో అడుగుపెట్టారంటేనే ప్రజాబలమే ఆయనకు శ్రీరామరక్షగా మారిందని చెప్పవచ్చు. అధికారంలో రెండు దశాబ్దాలుగా ఉండడమే కాదు, అటు ముఖ్యమంత్రి పదవిలోనూ, ఇటు ప్రధానమంత్రి పదవిలోనూ తనదైన శైలిలో పరిపాలన చేసి అత్యంత నిర్మాణాత్మకమైన పాలన చేసినందువల్లే నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ అటు రాష్ట్రంలోనూ, ఇటు కేంద్రంలోనూ జైత్ర యాత్ర సాగించగలుగుతోంది. పదవిని దేశసేవ చేసే అవకాశంగా భావించి ఒక అంకితభావంతో అభివృద్ధి, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా భావించినందువల్లే ఆయన ఓటమి ఎరుగని నేతగా నీరాజనాలు అందుకోగలుగుతున్నారు. అందుకే మోదీ రెండు దశాబ్దాల జైత్రయాత్రను సెప్టెంబర్ 17న ఆయన జన్మదినంనాడు ప్రారంభించి, అక్టోబర్ 7న ఆయన ముఖ్యమంత్రి పదవిలో తొలుత ప్రమాణ స్వీకారం చేసిన రోజు వరకు 'సేవా అవుర్ సమర్పణ్ అభియాన్' పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ నిర్ణయించింది. గుజరాత్‌లో అత్యంత తీవ్రమైన భూకంపం సంభవించిన కొద్ది రోజుల్లోనే 2001లో నరేంద్రమోదీ ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 13వేల మందికి పైగా ప్రజలు ఈ భూకంపంలో మరణించారు. ఒక కచ్ ప్రాంతంలోనే 12వేలమంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ఈ పరిణామాలను చూసి ఖిన్నుడు కాలేదు. కొందరు ముఖ్యమంత్రుల్లాగా ప్రజలు ప్రకృతి వైపరీత్యాలకు గురై ఆక్రోశిస్తుంటే గడీలకు పరిమితమయి కూర్చోలేదు. ప్రజల మధ్యకు వెళ్లారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా ఆ ఏడాది దీపావళిపండుగ నాడు భూకంప బాధితుల నివాసాల్లో గడపాలని మోదీ కోరారు. 2001 నవంబర్ 14న మోదీ, ఆయన కేబినెట్ సహచరులు భూకంపబాధితుల నివాస ప్రాంతాలకు వెళ్లారు. ఈ ఘోర ప్రమాదాన్ని మోదీ ఒక అవకాశంగా మలుచుకుని పెద్ద ఎత్తున పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టారు. కచ్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించారు. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చటం కోసం వాటికి ఐదేళ్ల పాటు ఎక్సయిజ్ సుంకంలోను, అమ్మకపు పన్నులోను రాయితీలు కల్పించారు. ఎస్సార్, అదానీ గ్రూప్, సెజ్లాన్, సాంఘీ గ్రూప్, టాటా పవర్, సూర్య గ్రూప్, జేపీ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు క్యూలు కట్టాయి. ఆ ప్రాంతంలో కనీవినీ ఎరుగని స్థాయిలో సుసంపన్న వాతావరణం ఏర్పడింది. విశాలమ్కెన రహదారులు, భూ కంపాన్ని తట్టుకునే ఇళ్లు, పార్కులను నిర్మించారు. చాలా పెద్ద కార్పొరేట్, ప్రభుత్వరంగ కంపెనీలు గ్రామ సముదాయాలను దత్తత తీసుకుని సహాయ, పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టాయి. రికార్డుస్థాయిలో కచ్‌తో సహా అనేక గ్రామాలు, పట్టణాలు పునర్నిర్మాణమయ్యాయి. ఒకప్పుడు భూకంపం జరిగిన ప్రాంతాలన్నీ ఇప్పుడు అత్యంత ఆధునిక అభివృద్ధికి నిలయాలుగా కనిపిస్తాయి. ఒక్క కచ్ ప్రాంతమే కాదు నరేంద్రమోదీ విధానాల మూలంగా గుజరాత్ మొత్తం ఒక ఆధునిక రాష్ట్రంగా అభివృద్ధి చెందింది. నిరంతర విద్యుత్ సరఫరా, వ్యవసాయ సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధి మొదలైన వాటితో గుజరాత్ నమూనా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. తొలిసారి గుజరాత్ అసెంబ్లీలోకి అడుగుపెట్టినప్పుడు మోదీ సుదీర్ఘకాలం ఆ రాష్ట్రాన్ని పాలిస్తారని ఎవరూ ఊహించలేదు. అదే విధంగా తొలిసారి ప్రధానమంత్రిగా పార్లమెంట్‌లో అడుగు పెట్టినప్పుడు కూడా ఆయన రోజురోజుకూ ఒకబలమైన నేతగా ఎదుగుతారని ఎవరూ భావించలేదు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆలోచనా విధానంలో కూడా మార్పు వచ్చింది. అవినీతిని, అరాచకత్వాన్ని, కుటుంబ పాలనను, పైరవీ రాజ్‌ను, బుజ్జగింపు రాజకీయాలను భరిస్తూ వస్తున్న ప్రజలకు ప్రత్యామ్నాయ ఆలోచనలు కలిగించే దిశగా మోదీ చర్యలు తీసుకున్నారు. ఇవాళ ప్రజలు సైద్ధాంతిక అంశాలపై సానుకూలంగానో, వ్యతిరేకంగా చర్చిస్తున్నారంటే అందుకు కారణం మోదీ అనుసరిస్తున్న పద్ధతులేనడంలో అతిశయోక్తి లేదు. రాజకీయాల పట్ల విముఖతను తొలగించి రాజకీయ అంశాలపై ప్రజలు ఇవాళ స్వేచ్ఛగా భావాలు వ్యక్తం చేస్తున్నారంటే అది మోదీ కల్పించిన ధైర్యమే. ఒక ప్రధాని వారణాసిలో గంగాహారతిలో పాల్గొన్నా, కేదార్ నాథ్ గుహలో తపోముద్రలో ఉన్నా, రామమందిర నిర్మాణానికి వీలు కల్పించినా, 370 అధికరణ రద్దు చేసినా దేశంలో ఒక సగటు భారతీయుడు ఉప్పొంగిపోయే పరిస్థితి ఆయన కల్పించారు. ధైర్యంగా తన భావాలను ప్రకటించగలిగిన స్థితికి తీసుకువచ్చారు. సైద్ధాంతికత విషయంలో ఎలాంటి బూటకపు ఆలోచనా విధానాన్ని ఆయన అనుసరించలేదు. ఎన్ని సమస్యలు వచ్చినా కీలకమైన ఆర్థిక నిర్ణయాలపై తిరుగులేని వైఖరిని ప్రదర్శించారు. ఒక నిస్వార్థుడైన, దేశభక్తుడైన, దేశశ్రేయస్సు కోసమే నిరంతరం ఆలోచించే ఒక ప్రధానిని ప్రజలు ఎందుకు వదులుకుంటారు?

# అద్దెకు జాతీయ వనరులు!




జాతి సంపద కొందరి గుప్పిట్లో ఇరుక్కుపోకుండా పాలన సాగించాలని, వనరులపై గుత్తాధిపత్యం ఉండకూడదని మన సంవిధానం చాలా స్పష్టంగా ఆదేశిక సూత్రాల్లో వివరించింది. ఈ సూత్రాలు కోర్టుల్లో అమలు చేయడానికి వీలుకాదని అధికరణ 37 చెప్పినప్పటికీ, పాలనా విధానాల రూపకల్పనలో అవి విధిగా పాటించవలసిన మౌలిక సూత్రాలని కూడా స్పష్టం చేసింది. ప్రాథమిక హక్కులవలె కోర్టుల్లో సవాలు చేయడానికి వీల్లేదు కనుక ఆదేశిక సూత్రాలు పాటించనవసరం లేదన్నట్టు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఎన్‌డిఎ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఆదేశిక సూత్రాలకు పూర్తి భిన్నంగా, రాజ్యాంగంతో మాకేమిటి అనే ధోరణిలో జాతీయ సంపదను, వనరులను ప్రభుత్వేతర ప్రయివేటు సంపన్న వాణిజ్యవేత్తలు కొందరికి మాత్రమే కట్టబెట్టడం దారుణం. సంవిధాన విలువలను విస్మరించి, సమపాలనా విధానాన్ని తొక్కిపెట్టి, కొందరిని మాత్రమే సంపన్నులను చేస్తూ వందల కోట్ల జనం మీద లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని మోపే దుష్పరిపాలనకు 'నేషనల్ మానిటైజేషన్' ఒక తాజా ఉదాహరణ. రైల్వే, పవర్ గ్రిడ్, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలు, విమానాశ్రయాలు, రేవులు... ఇవన్నీ మన జాతి సంపద. దేశం సొమ్ము. తమను నమ్ముకున్న జనానికి ప్రభుత్వం ఇచ్చే కొత్త సందేశం - 'మీ సొమ్ము' (వనరులు) అమ్మేస్తాం లేదా అద్దెకిస్తాం' అని. వంద లక్షల కోట్ల రూపాయల కొత్త మౌలిక వనరులు సృష్టించడానికిగాను ఆరులక్షల కోట్ల రూపాయలను సేకరించాలని, అందుకోసం నాలుగేళ్లపాటు జాతీయ మౌలిక వనరులు అద్దెకు ఇవ్వడం ఒక్కటే మార్గమని నీతి ఆయోగ్ అభిప్రాయం. రోడ్లు, విద్యుచ్ఛక్తి, విమానాశ్రయాలు, ఓడరేవులు, టెలికాం, ఆప్టికల్ ఫైబర్, రైలు పట్టాలు, రైల్వే స్టేషన్లుబీ స్పోర్ట్స్ ఆడిటోరియంలు, పెట్రోలియం సరఫరా సంస్థలు వంటి 15 రంగాలను కేంద్రం అద్దెకు ఇవ్వడానికి గుర్తించింది. కేంద్రం కొంత సంపదను అద్దెకిస్తూ, మిగిలినవి రాష్ట్రాలు ఇదే రీతిలో అద్దెకు ఇచ్చేందుకు ప్రోత్సహిస్తోంది. అందుకుగాను రాష్ట్రాలకు ప్రోత్సాహకాలను ఇస్తుందట. మరిన్ని మౌలిక వనరులు కల్పించడానికే అద్దెకి ఇచ్చేందుకు సిద్ధపడ్డామని ప్రభుత్వం ప్రకటించింది. దీని పేరు నగదీకరణ. అమ్మడం కాదు. కాని అవిమ్మ వేయనందుకు సంతోషపడేదేమీ లేదు. వ్యక్తిగత వ్యాపారులకో సంస్థలకో ఆ మౌలిక వనరుల పైన నిర్వహణ ఆధిపత్యం ఇవ్వడంపైన భయాందోళనలు ఉన్నాయి. ప్రయివేటైజేషన్ అంటే పూర్తిగా అమ్ముకోవడం. పెట్టుబడులు ఉపసంహరించడం. సంస్థపైన పూర్తి ఆధిపత్యం వదులుకోవడం. కాని మానిటైజేషన్‌లో అమ్మివేయడం ఉండదు. ఉదాహరణకు రహదారుల నగదీకరణ అంటే, ఆ రహదారిపై వచ్చివెళ్లే వారినుంచి ఫీజులు, పన్నులు సేవల ఖరీదులు వసూలు చేయడం. ఇది టోల్ పన్ను మాదిరిగానే ఉంటుంది. రోడ్డు నిర్మించిన కాంట్రాక్టరు ఖర్చుచేసిన డబ్బుతోపాటు లాభం వచ్చేవరకు కొంతకాలం పాటు టోల్ వసూలు చేసుకుంటారు. కాని ఇక్కడ ముందే వేలం పాడినట్టు పాడి ఆ రహదారి భాగం మీద సర్వహక్కులు ఆ కాంట్రాక్టరు చేతిలో పెడతారు. టోల్ ఎంత వేయాలో, వినియోగదారుల నుంచి ఎంత డబ్బు వసూలు చేయాలో అతని ఇష్టమే. వీరిపైన అదుపు చేసే వారెవరైనా ఉంటారా? టోల్ వసూళ్లు కాంట్రాక్టర్ పెట్టుబడులు కొంత లాభంతో సమకూరిన తరువాత ఆగుతాయి. కాని అద్దెకు తీసుకున్నవాడు కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం 20 ఏళ్లో 30 ఏళ్లో వసూళ్లు కొనసాగిస్తాడు. నిజానికి ఈ పని ప్రభుత్వం ఇదివరకే మొదలు పెట్టింది. ఒక మౌలికవనరుల పెట్టుబడుల ట్రస్టును ఏర్పాటు చేసి పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లోని విద్యుత్ సరఫరా లైన్లు, నెట్‌వర్క్‌లను వాడుకుని నగదును సంపాదించే ప్రయత్నం చేసింది. అదే విధంగా జాతీయ రహదారులు, గ్యాస్ పైపు లైన్లు, రైల్వేట్రాక్‌ల విషయంలో కూడా చేద్దామని ఆలోచిస్తున్నారు. ఈ వనరులతో పాటు భూమాతను కూడా 'టైటిలింగ్ ఆఫ్ ల్యాండ్'ను కూడా మానిటైజేషన్ చేయాలనుకుంటున్నారు. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం ప్రతిపాదనలను కొనసాగిస్తూనే అదనంగా ఈ సంవత్సరం అద్దెకి ఇవ్వడం (ఎన్‌ఎంపి) ద్వారా రూ. 88 వేల కోట్లు సంపాదించాలని నిర్ణయం. బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా లక్షా 75 వేల కోట్ల రూపాయల కోసం ఎయిర్ ఇండియా, భారత్ పెట్రోలియం వంటి ప్రభుత్వరంగ సంస్థలను విక్రయించడం కూడా ఆగదనీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరులక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను 'అద్దెకిస్తా పథకం' ద్వారా నాలుగేళ్లలో సాధిస్తామంటున్నారు. మొత్తం 111 లక్షల కోట్లతో కొత్త వనరులు కల్పించి, దేశాన్ని ఆర్థిక అగ్రరాజ్యంగా నిలబెడతామని బంగారు కలలు చూపిస్తున్నారు. నిజంగానే నాలుగేళ్లలో ఇంత డబ్బు వస్తుందా? ఇంత పెట్టుబడి పెట్టిన వాడు ఆ డబ్బు మళ్లీ జనం నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసుకోడా? రెట్టింపు లాభం తీసుకోడా? అంటే నాలుగేళ్లలో ఎన్‌డిఎ ప్రభుత్వం మన జనం నెత్తిన 12 లక్షల కోట్ల రూపాయల అదనపు ధరల భారం మోపబోతున్నదన్నమాట. ఏళ్లతరబడి ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు సంస్థలకు కట్టబెడితే రోడ్లమీద, రేవుల్లో, ఎయిర్ పోర్టుల్లో, పవర్ గ్రిడ్‌లో గ్యాస్ పైపుల విషయంలో పెరిగే ధరలకు సామాన్యులు బలికావలసిందేనా? ఇదీ సమస్య. పనీ పాటూ లేకుండా, అనుభవం లేకుండా, ముందు కాంట్రాక్టులు సాధించి, తరువాత బాంకులనుంచి అప్పులు తెచ్చుకుని, లాభాలకోసం జనాన్ని పెంచిన ధరలతో పీడించడమనే దారుణాలు ఈ అందమైన నగదీకరణ వెనుక ఉండే పచ్చినిజాలు. ఈ దారుణాలు ఆపడానికి, జనాన్ని ఆదుకోవడానికి ఏదైనా చట్టబద్ధమైన వ్యవస్థను తయారుచేసారా అంటే అదీ లేదు. చట్టం లేదు, విధానం లేదు, ప్రజా ప్రయోజనాలను రక్షించే నియమాలు లేవు. అంతే కాదు, ప్రభుత్వ వనరులపైన ఆరు లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడమంటే అంత డబ్బు ప్రయివేట్ రంగంలో పెట్టుబడులు తగ్గినట్టే కదా? రహదారి, రైల్వే, విమాన, నౌకా, విద్యుచ్ఛక్తి వనరులన్నీ ప్రభుత్వ సేవా సంస్థలు. ఈ సేవలు సరిగ్గా నిర్వహించడమే పాలన. జనాన్ని ప్రయివేటు వ్యక్తుల అధీనంలోకి పంపడమంటే ఇవి పాలననుంచి జారిపోవడం అని అర్థం. ఇదా ప్రభుత్వం అంటే? రహదారులు (రోడ్లు) మనదేశంలో లక్షా 32 వేల కిలోమీటర్ల పొడవున్నాయి. 640 కిమీ రోడ్లు నాలుగు లేన్లవైతే, 620 కిమీ రోడ్లు ఆరు లేన్ లవి. వీటి నిర్వహణను ఏ విధంగా ఇస్తారు? వీటిలో ఏ రోడ్లు, ఎంత మేరకు ఇస్తారు? ఎంతకివ్వాలి? 60వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే వనరులు కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలో ఉన్నాయి. 137 విమానాశ్రయాలు ఉన్నాయి. 12 పెద్ద ఓడరేవులు ఉన్నాయి. 69 వేల టెలి టవర్లు ఉన్నాయి. 5.2 లక్షల కిలోమీటర్ ఆప్టిక్ ఫైబర్ ఉంది. 7300 రైల్వే స్టేషన్లున్నాయి. వీటిని ఏవిధంగా అద్దెకిస్తారు. వీటి నిర్వహణపై అధికారాలను, అదుపును ఏవిధంగా ఇవ్వాలో వివరాలు ఇంకా రూపొందించవలసి ఉంది. ఉదాహరణకు రైల్వే స్టేషన్లలో 350 మాత్రమే ఆదాయాన్నిచ్చేవి. రాబోయే 30 ఏళ్లలో ఈ స్టేషన్లనుంచి 78వేల కోట్లరూపాయల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. లాభాలు రాని, నష్టాలు మాత్రమే వచ్చే రైల్వే స్టేషన్లు రైల్వే విభాగానికి మిగిల్చి, లాభాలు పండించే స్టేషన్లను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే అనుమానతలు పెరిగిపోవా? కొన్నిస్టేషన్లో సేవలకు అధిక ధరలు, ఇతర స్టేషన్లలో తక్కువ ధరలు ఉండవచ్చా. కొన్ని స్టేషన్ లలో ప్లాట్ ఫాం టిక్కెట్‌తో మొదలై ప్రయాణికుల టిక్కెట్ల ఛార్జీలు విపరీతంగా పెంచుకోవచ్చా? అమ్మేద్దామా అద్దెకిద్దామా అనే తాజా బృహత్ప్రణాళికలో అనేక అనుమానాలు భయాలు తలెత్తుతున్నాయి. మొదటి భయం ధరలు విపరీతంగా పెరగడం, జనం సంక్షేమం తరగడంబీ రెండో భయం అస్మదీయులకోసం జాతి సంపదను తక్కువ వెలకడతారని తద్వారా క్విడ్ ప్రోకోలు కోకొల్లలుగా ఉంటాయేమోనని. మరో భయం ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకత లోపం వల్ల జాతిని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే అతి గొప్ప స్కామ్ కాకుండా కాపాడగలరా అని. కొవిడ్ వచ్చినపుడు విమానయాన వ్యవహారాల్లో ప్రభుత్వం వైద్య పరీక్షలు రోగనిర్ధారణ చేసుకోవాలనే నిబంధనలు, ప్రయాణాలపై పరిమితులు, ఆంక్షలు, ఆరోగ్య రక్షణ కోసం అనేక షరతులు విధించారు. లాభాలకు ఆశపడే ప్రయివేటు వారికి జనం శ్రేయస్సు వంటపడ్తుందా? డిమానిటైజేషన్ వలే మానిటైజేషన్ గురించి ఎన్నికల మానిఫెస్టోలో బిజెపి, ఎన్‌డిఎ భాగస్వాములు చెప్పలేదు. కనీసం పార్లమెంటులో కూడా ఈ సరికొత్త ఆశ్చర్యకర విధానాన్ని చర్చించలేదు. నీతీ ఆయోగ్ సమర్థింపు తప్ప వేరే ఎవరినీ సంప్రదించలేదు. ఈ గొప్ప ఐడియా ఎక్కడినుంచి వచ్చిందో చెప్పలేదు. అధికారపార్టీల ఎంపీలతో సహా చాలామందికి అసలు తెలియదు. ప్రతిపక్షాలు, మీడియా, పౌరసమాజం ప్రశ్నించాల్సిన పాలసీ. ఇది రాజ్యాంగవ్యతిరేకం అనడానికి ఇవి కారణాలు: మౌలిక వనరులను కొన్ని కంపెనీలు, కొందరు వ్యక్తులకు మాత్రమే అద్దెకిస్తే, జాతి సంపద కొందరి గుప్పిట్లోకి వెళ్తుంది. పారదర్శకత లేకపోతే చాటుమాటున అస్మదీయులకు వనరులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయి. ఆ విధంగా అద్దెకిచ్చిన చోట ప్రయివేటు వర్తకులు జన హితాన్ని పట్టించుకునే అవకాశాలు తక్కువ కనుక లాభాలకోసం వారు సామాన్యవినియోగదారుల మీద విపరీతంగా ఛార్జీలు వసూలు చేస్తారు. మిగతా చోట్ల ఇదివరకటి ధరలే కొనసాగవచ్చు. మొత్తం వనరులను అనేక వర్తకులకు కట్టబెడితే వారంతా వారికి తోచిన విధంగా చార్జీలు నిర్ణయిస్తే అనమానతలు విపరీతంగా పెరుగుతాయి. అద్దె నిర్ణయించడానికిగాను వనరుల విలువ నిర్ధారణ చేయడంలో నిష్పాక్షిక, పారదర్శక విధానాన్ని అనుసరించకపోతే జాతి తీవ్రంగా ఆర్థిక నష్టాలకు గురవుతుంది. ఆమేరకు ప్రయివేటు వ్యక్తులకు లాభం జరుగుతుంది. వేలంలో ఎక్కువ ధర పలికిందని, విచక్షణారహితంగా వనరులను ధార పోస్తే జాతీయ భద్రత సమస్యలు రావచ్చు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ




జగ్గయ్యపేట,సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: విజయ వాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురానివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దలు రఘురాం, తాతయ్యలుమాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం కూడా ఒక విష యం పట్ల స్పష్టమైన అవగాహన అనేది లేకుండా పరి పాలన జరుగుతుంది. నిర్దిష్టమైనటువంటి ఒక పాల సీగా పరిపాలన అనేది జరగడం లేదు. గణేష్ ఉత్స వాలను నిర్వహించుకోవడం అనేది నిషేధించడం జరి గింది. అదేమంటే అందరూ ఇంట్లో జరుపుకోండి అం తేతప్పా మీరు జరపడానికి వీలు లేదు అని ఈ లాక్ డౌన్ రూల్స్ కరోనా రూల్స్ ని ఇక్కడ చెప్పడం అనేది జరుగుతుంది. అంటే ప్రభుత్వం ఎంత పక్షపాతంగా వ్యవహరిస్తుంది అనడానికి ఇదేతార్కాణం. ఈరాష్ట్రంలో కరోనా నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ లేక ప్రభుత్వం నిర్వహించేటటువంటి అన్ని సమావేశా లు కూడా జరిగిపోతున్నాయి. మంత్రులే స్వయంగా ఈ కరోనా నిబంధనలను ఉల్లంఘించి వారు వారి ని యోజకవర్గాలలో అనేక కార్యక్రమాలను జరుపుతు న్నారు. అంతేకాకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి జ గ న్మోహన్ రెడ్డి తన తండ్రి యొక్క జయంతిని, వర్ధంతి ని ఈ మధ్య జరపడం కూడా మనం చూశాం. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్సీపి శ్రేణులు ప్రతి గ్రామంలో కూ డా ఆనంద ఉత్సాహాలతో డీజేలతో ప్రకటిస్తూ అది ఒక సంబరంగా చేశారు. వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం సంస్కృతి, సాంప్రదాయంగా వస్తున్న ది. దేశవ్యాప్తంగా జరుగుతున్నది. ఏ రాష్ట్రంలోనూ ఈ ఉత్సవాలను నిషేధించలేదు. తెలంగాణలో కూడా నిషేధించలేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే నిషే ధించడం దురుద్దేశపూరితం , సాంప్రదాయ విరుద్ధం. ఎందుకు ఈ సాంప్రదాయ విరుద్ధ చర్యకు ఆదేశాలి చ్చారు? మీ నిర్ణయం వల్ల భక్తుల మనోభావాలుదెబ్బ తిన్నాయి.వై.యస్ వర్ధంతి సభలు ఇడుపులపాయ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద స్థాయిలో కార్యక్ర మా లు నిర్వహించారు. స్కూళ్లు ప్రారంభించ వద్దని పిల్లల తల్లిదండ్రులు మేధావులు మీడియా చర్చల్లో విజ్ఞప్తు లు చేసినా.. అవి పక్కనపెట్టి స్కూళ్లు ప్రారంభించారు. కరోనా ఉన్నా మద్యం షాపులు ప్రారంభించారు. మద్యం షాపుల వద్ద పెద్ద ఎత్తున గుమికూడుతున్నా ఇప్పుడు కూడా పట్టించుకోవడం లేదు వీటన్నింటికీ లేని ఆంక్షలు వినాయక ఉత్సవాలకు ఎందుకు పెట్టా రు?ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజల్లో నిరసన వ్య క్తమవుతున్నది. పన్నుల పెరుగుదల, మద్యం, ఇసుక రేట్లు పెరుగుదల, మహిళలపై అత్యాచారాలు, రీ నో టిఫికేషన్, సిపిఎస్, పిఆర్సి, మైనింగ్ దోపిడీ కుం భ కోణాల పై జరుగుతున్న చర్చలు, నిరసనల్ని పక్క దారి పట్టించేందుకే వినాయక ఉత్సవాలను రద్దు చే శారు. మత, కుల, ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నా రు. దొంగే దొంగ దొంగ అన్నట్టు మీ మతతత్వాన్ని తె లుగుదేశానికి అంటగట్టే కుట్ర చేస్తున్నారు. జాతీ యో ద్యమం లోనే వినాయక ఉత్సవాలలో లో మతాలకు అతీతంగా గా అన్ని మతాల వారు పాల్గొన్నారు. కాబట్టి మీరు స్వార్ధ రాజకీయ ప్రయోజనాలను పక్కన పె ట్టి ఈ ఉత్సవాలకు అనుమతి ఇవ్వకపోతే ప్రజా గ్రహా నికి గురికాక తప్పదు. ప్రజాకాంక్ష మేరకు తెలుగు దే శం పార్టీ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ 10. 9. 2021 న విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గాలలో వినాయక ఉత్సవాలు జరుపుతుం దని ఈ సందర్భం గా మేము తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కా ర్యక్రమంలో మేక వేంకటేశ్వర్లు కన్నెబోయిన రామలక్ష్మి ,కొఠారి సత్యనారాయణ ప్రసాద్, షేక్ ఖాసీం, దూ లిపాళ్ళ లక్ష్మణ్ రావు , దొప్పలపుడి బ్రహ్మారావు తదితరులు పాల్గొన్నారు



## నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వ హించిన జిల్లా కలెక్టర్ జె.నివాస్ ,ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు

నందిగామ సెప్టెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని శ్రీకరం కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జె.నివాస్ ,శాసనసభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జగ నన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పై ప్రధానంగా సమీక్ష ని ర్వహించారు ,లబ్ధిదారులకు అవసరమైన అన్ని సదు పాయాలను ప్రభుత్వం తరఫున కల్పించే విధంగా చ ర్యలు చేపట్టి వారు ఇల్లు నిర్మించుకునే విధానం ప్రో త్సహించాలని సూచించారు ,ముఖ్యంగా జగనన్న కా లనీలలో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ,సబ్ కలెక్టర్ అసి స్టెంట్ కలెక్టర్ ,నియోజకవర్గ అన్ని శాఖల ఉన్నతాధి కారులు ,నాలుగు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, నందిగామ నగర పంచాయతీ కమిషన ర్,ఇ తర అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు జరిపితీరుతాం: తెదేపా ఇంచార్జి పోత్తూరి రామరాజు



నరసాపురం, సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన వినాయక చవితి ఉత్సవాలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ నిర్వహించి తీరుతామని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు(రామరాజు) తెలిపారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడం సంస్కృతి, సాంప్రదాయంగా వస్తున్నదని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే వినాయక చవితి ఉత్సవాలను నిషేధించడం దురుద్దేశపూరితం, సాంప్రదాయ విరుద్ధమని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. స్కూళ్లు ప్రారంభించవద్దని పిల్లల తల్లిదండ్రులు, మేధావులు మీడియాలో విజ్ఞప్తిచేసినా వాటిని పెడచెవిన పెట్టి స్కూళ్లను ప్రారంభించారని కరోనా తీవ్రత తగ్గకున్నా మద్యం షాపులను ప్రారంభించారని వాటివద్ద ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం వీటన్నిటికీ లేని ఆంక్షలు వినాయక చవితి ఉత్సవాలకు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో నిరసన వ్యక్తమవుతోందని పన్నుల పెరుగుదల, మద్యం, ఇసుక రేట్లు పెరుగుదల, రోడ్లు, మహిళలపై అత్యాచారాలు, రీ నోటిఫికేషన్, సిపిఎస్, పిఆర్సి, మైనింగ్ దోపిడి కుంభకోణాలపై జరుగుతున్న చర్చలు, నిరసనలను పక్కదారి పట్టించేందుకే వినాయక చవితి ఉత్సవాలపై నిషేధం విధించారని కుల మత ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నారని మీ మతతత్వాన్ని తెలుగుదేశం పార్టీకి అంటగట్టే కుట్ర చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి గణేష్ ఉత్సవాలకు అనుమతి ఇవ్వకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన ఈ లేఖలో హెచ్చరించారు.

## అమూల్ ప్రాజెక్ట్ లో పాలు సేకరించే ప్రతి సొసైటీని అధికారులు పర్యవేక్షించాలి



ఏలూరు, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న పాల వెల్లువ అమూల్ ప్రాజెక్ట్ లో పాలు సేకరించే ప్రతి సొసైటీని అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో జగనన్న పాలవెల్లువ అమూల్ ప్రాజెక్టుపై ఆయన సమీక్ష నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీడీవోలు ఏ ఎం సి వారీగా , సొసైటీ వారీగా చేయవలసిన కార్యక్రమాలు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు . జిల్లాలో లో ఉన్న 102 సొసైటీలలో 16 సొసైటీలలో పాల సేకరణ కొంచెం తగ్గింది వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పాల సేకరణ తక్కువగా ఉన్న 4 సొసైటీ లకు డి సి ఓ , డి సి ఏ లను రూట్ ఇంఛార్జిలుగా వేసి వీటిలో పాల దిగుబడి పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగిలిన రూట్లలో కూడా జిల్లా అధికారులను రూట్ ఇన్చార్జిగా నియమించాలని కలెక్టర్ సూచించారు . జిల్లాలో గత నెల 22వ తేదీన సమీక్ష చేసినప్పుడు పాలు సేకరణ 4, 407 లీటర్ల ఉండగా ఈ రోజుకు 5,876 లీటర్ల కు పెరిగిందని , ఈనెల 17వ తేదీ నాటికి 7 ,200 లీటర్ల కు పాల సేకరణ పెరగాలని ఆయన సూచించారు. జిల్లాలో పాల సేకరణ తగ్గిన 16 సొసైటీల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. జిల్లాలో వివిధ సొసైటీల్లో ఉన్న 478 మంది పాడి రైతులు పాడి పశువులు కొనుగోలుకు ఆసక్తి వ్యక్తం చేశారని , అందులో ఇప్పటివరకు 146 యూనిట్లు మాత్రమే మంజూరి చేశారని మిగిలిన యూనిట్లు ఈనెల 15వ తేదీ నాటికి మంజూరి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు . పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ,డి ఆర్ డి ఎ అధికారులు సమన్వయంతో పనిచేసి స్త్రీనిధి , ఉన్నతి ద్వారా వారికి రుణాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేటప్పుడు పశుసంవర్ధక శాఖ అధికారులు పర్యవేక్షణలో జరగాలని అన్నారు . రూట్ ఇంచార్జ్ ,మెంటర్ వారిగా 300 నుండి 400 లీటర్లు పాలు సేకరణ పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు . ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి )శ్రీ హిమాన్షు శుక్లా , పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి .నెహ్రూ బాబు , డి సి ఓ ,డి ఆర్ డి ఎ అదనపు పి డి ,డి పి ఎం పాలవెల్లువ , ఎంపీడీవోలు ,రూట్ ఆపీసర్లు , రూట్ ఇన్చార్జిలు , మెంటర్లు పాల్గొన్నారు .

## ప్రతి క్రైస్తవుడు దేశ చట్టాలను తప్పక గౌరవించాలి: డాక్టర్ ముల్లర్



విజయవాడ, సెప్టెంబర్ 7 ప్రజాపాలనప్రతినిధి: విజయవాడలోని ఎనికేపాడు లో గల షారోను ప్రార్థనా మందిరంనందు లినేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ అధ్యక్షతన సన్మాన సభ జరిగినది. ఈ సమావేశానికి విచ్చేసిన సన్మాన గ్ర హీత ప్రముఖ న్యాయవాది డాక్టర్ రెవ గ్లోరీ ఆనందా ను ఎన్ సి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘనంగా స న్మానించారు. అనంతరం మేధావుల ఫోరం రాష్ట్ర అ ధ్యక్షులు డాక్టర్ ఘంటా విజయ్ కుమార్ మాట్లాడు తూ క్రైస్తవుల మీద సంఘాల మీద ఎప్పుడు దాడి జ రిగినా ముందువరుసలో గ్లోరీ ఆనందా ఉంటారని ఇ టీవల అక్రమంగా అరెస్టు అయిన హనీ జాన్సన్ కు బె యిల్ మంజూరు చేయించడంలో విశేష కృషి చేశారని తెలిపారు.గ్లోరీ ఆనంద మాట్లాడుతూ ఏసందర్భం లో నైన న్యాయ సలహాలు, లీగల్ ఎయిడ్ అవసర మైనప్పుడు తనను నేరుగా సంప్రదించవచ్చని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో కోస్టల్ కో–ఆర్డినేటర్ పాల్ శం కర రెడ్డి, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి సుజాత, కృష్ణా జిల్లా అధ్యక్షులు హనోకు, ఉపాధ్యక్షులు నెహెమ్యా, క ల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు సుమ తదితరు లు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై ఆంక్షలను తొలగించండి: బిజెపి వినతి పత్రం



ఉండి, సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : వినాయకచవితి ఉత్సవాలపై విధించిన ఆంక్షలను తొలగించాలని కోరుతూ మంగళవారం ఉండి నియోజకవర్గ బిజెపి, హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో బహిరంగ వేదికలపై వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుటకు ప్రభుత్వం విధించిన ఆంక్షలను వెంటనే తొలగించాలని హిందూమతం పై వ్యతిరేక ధోరణితో ప్రవర్తిస్తున్న ప్రభుత్వానికి హిందూ పండుగల సమయంలోనే కోవిడ్ నిబంధనలు గుర్తుకువస్తాయనీ స్థానిక ఎన్నికలు, ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాలకు, వైయస్ జయంతి, వర్ధంతి వేడుకల కార్యక్రమాలకు గుర్తుకురాని కోవిడ్ నిబంధనలు గణేష్ ఉత్సవాలకు మాత్రమే ఎందుకని వారు ప్రశ్నించారు. కోవిడ్ సాకుతో వినాయక చవితి ఉత్సవాల పై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని హిందువులందరూ కోవిడ్ నిబంధనలతో పండుగను సజావుగా జరుపుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని ఇదే విషయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజును కర్నూలులో అరెస్టు చేయడంపై ప్రభుత్వం హిందువులందరికీ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## ఏపీలో మళ్లీ వెయ్యి దాటిన కరోనా కేసులు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో నిన్న వెయ్యి కంటే తక్కువగా నమోదైన కరోనా పాజిటివ్ కేసులు ఈ రోజు మళ్లీ వెయ్యి దాటాయి. గత 24 గంటల్లో 54,970 మందికి కోవిడ్ పరీక్షలను నిర్వహించగా... 1,178 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 204 కేసులు నమోదు కాగా... అత్యల్పంగా కడప జిల్లాలో 15 కేసులు నిర్ధారణ అయ్యాయి. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 1,266 మంది కరోనా నుంచి కోలుకోగా 10 మంది మృతి చెందారు. తాజా గణాంకాలతో కలిపి రాష్ట్రంలో నమోదైన కేసుల సంఖ్య 20,23,242కి పెరిగింది. ఇప్పటి వరకు 19,94,855 మంది కోలుకున్నారు. మొత్తం 13,935 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14,452 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు: డాక్టర్ బళ్ళ మురళి




నరసాపురం, సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని చిన్న చిన్న సమస్యలకు కూడా క్షణికావేశంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా దురదృష్టకరమని విద్యార్థినీ విద్యార్థులు ప్రతి విషయాన్ని తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ బళ్ళ మురళి సూచించారు. సెప్టెంబర్ 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక సూర్య డిగ్రీ కళాశాలలో ' స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ' (గుంటూరు) వారి ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బళ్ల మురళీ, నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, ప్రముఖ సైకాలజిస్ట్ జానకిరామ్, సూర్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బళ్ల మురళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీని మంచిగా ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ప్రశంస, విమర్శలు అనేవి ఒకే నాణెమునకు ఉన్న బొమ్మ బొరుసు లాంటివని ప్రశంసలకు పొంగిపోకుండా విమర్శలకు కృంగిపోకుండా మంచి చెడులను అర్థంచేసుకొని మనకోసం నిరంతరం శ్రమించే మనల్ని ప్రేమించే తల్లిదండ్రులను అర్థం చేసుకొని అందమైన, విలువైన జీవితాన్ని సాగించాలని ఆయన సూచించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బ్రహ్మజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాలతో పాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో కూడా జరగడం విశేషమని ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదని సమస్య అనేది చాలా చిన్న విషయమని దానిని మనకు కావలసిన వారితో పంచుకుంటే పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ జానకిరామ్ మాట్లాడుతూ చదువు, యోగ, ధ్యానం వంటివి అలవర్చుకొని నిరంతరం వాటిని పాటిస్తూ ఉంటే ఒత్తిడి, అవగాహనారాహిత్యం లాంటివి పోయి ఆత్మవిశ్వాసం, ధైర్యం కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత అధ్యాపకులు బి రామచంద్ర రెడ్డి , 'స్పందన ఈద ఇంటర్నేషనల్ 'సంస్థ ప్రతినిధులు సాంబశివరావు, మురళికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు "సూసైడ్ ఇండియా" అనే అంశంపై మాట్లాడడం విశేషం గా నిలిచింది.

## షేక్ అహమ్మద్ హుస్సేన్ కు ఘన సత్కారం



చందోలు(పిట్టలవాని పాలెం), సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా షేక్ ఆహమ్మద్ హుస్సేన్ నియమితులు అవ్వడం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లిపర మురళీధరరావు పేర్కొన్నారు.రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన షేక్ అహమ్మద్ హుస్సేన్ ను మంగళవారం చందోలు శ్రీ నీలి బంగారయ్య జడ్పీ హైస్కూల్ లో పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మురళీధరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రహదారుల కార్పొరేషన్ డైరెక్టర్గా షేక్ ఆమహ్మద్ హుస్సేన్ నియమితులు కావడం పిట్టలవానిపాలెం మండలానికే గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ, గ్రామ పెద్దలు షేక్ మునీర్,%వీఎ%. ఖాసిం పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని షేక్ హుస్సేన్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అవమానం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి: ఏపీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకేశైలజానాథ్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 7: తిరుపతి నగరంలోని మునిసిపల్ కార్పొరేషన్ఎదురుగా వున్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి విగ్రహం వై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తలపై , భుజంపై చెప్పులు ఉంచటం మరియు జెండాను ఉంచటంపై ఏపీసీసీ అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు . ఈ చర్యలకు పాలుపడినవారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి సూచించారు .



## ప్రాణాపాయ స్థితిలో నది దాటి స్కూలుకు వెళుతున్న చిన్నారులు

మచిలీపట్నం, సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలో స్కూలు పిల్లల దగ్గర నుండి రోజువారి కూలీలు. రోగులు బాలింతలు. సైతం అనేక పనుల మీద ఎడ్లంక గ్రామం నుండి అవనిగడ్డ మండల కేంద్రానికి వెళ్లే నదిలో దిగి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. వరదకు కొట్టుకుపోయిన కాజ్వే సమీపంలో 4 అడుగుల లోతు నీటిలో అతి ప్రమాదకరంగా నడుచుకుంటూ ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నది కోతకు గురవుతుందని రహదారి మార్గం తీవ్రమైన సమస్యగా మారి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఇందుకు కారణం నదిలో ఇసుక బుసుక తవ్వకాలు మాత్రమే అని ఈ సమస్యలు సదరు అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ లో ఏ ప్రభుత్వ కార్యాలయం కట్టాలన్న పాత ఎడ్లంక రేవులో ఇసుక బుసక తోలడానికి అనుమతి ఇస్తూ చేతులు దులుపు కుంటున్న అధికారులు. కోతకు గురి కాని ప్రదేశంలో మార్కింగ్ చేసి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని. గ్రామస్తులకు రహదారి సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు వార్తలు కథనాలు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో గత్యంతరంలేని దినమైన పరిస్థితి ఎడ్లంక గ్రామస్తులు ఎదుర్కుంటున్నారు. సంబంధిత అధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రొబేషన్ క్లియర్ కోసం వినతి



పెనుగంచిప్రోలుసెప్టెంబర్7(ప్రజాపాలనప్రతినిధి)ఏపీపిఎస్సినుండి ప్రతి 6 నెలలకు జరగవలిసిన డిపార్టు మెంటల్ పరీక్షలు గత రెండేళ్లలో సచివాలయాలలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లకు ఒక్కసారి కూడా ని ర్వహించలేదు. ప్రొబేషన్ డిక్లేర్ చేయడానికి సమయం దగ్గరపతుండగా జులై 2021 నెలలో కొత్త సిలబస్ మ రియు పేపర్ కోడ్స్ ఇచ్చి ఇప్పుడు అవి పాస్ అయితే మాత్రమే ప్రొబేషన్ క్లియర్ అవుతుందని ఉన్నతాధి కారులు ఇచ్చిన ఉత్తరువులతో భయాందోళనలకు గు రవుతున్నారు. ఇప్పుడు కేవలం నెలరోజులు కూడా లేకుండా డిపార్టుమెంటల్ పరీక్షలు నిర్వహణ మరి యు ఫలితాల ప్రకటన సాధ్యమయే పని కాదని మ రియు గ్రామ సర్వేయర్లందరు జగనన్న శాశ్వత భు హక్కు మరియు భూరక్ష పథకం పనులలో నిమగ్నమై యున్నందున ఏపీ పి ఎస్ సి పరిక్షలతో సంబంధం లే కుండా ఈ రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ సర్వే ట్రైనింగ్ అకా డమీ వారు గ్రామ సర్వేయర్లకు 14 రకాల పరీక్షలు ని ర్వహించియున్నారు కావున వాటిని పరిగణలోకి తీ సుకుని ప్రొబేషన్ క్లియర్ చేయవలసినది గా పెను గంచిప్రోలు మండల గ్రామసర్వేయర్లు, తహసీల్దార్ మరియు ఎంపీడీఓ వారికి వినతిపత్రం ద్వారా తెలి యజేసారు. ఈ కార్యక్రమం లో పెనుగంచిప్రోలు మం డల గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరం: సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి



కోమలి(పిట్టలవాని పాలెం), సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని కోమలి సర్పంచ్ నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కోమలిలో నిర్వహించిన పౌష్టికాహారా మాసోత్సవాలు లో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ సమతుల ఆహారాన్ని భుజించడం వలన గర్భిణీ స్త్రీలు, బాలింతలలో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎక్కువ శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని చెప్పారు. పోషకాహార లోపంతో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శారీరక పెరుగుదల, చురుకుదనం మందగించే పిల్లల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు పౌష్టికాహారం అందకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తున్న నేపథ్యంలో వారు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లీలా శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శంకర్ రెడ్డి, %వశీజూతీస% పద్మజ, పంచాయతీ కార్యదర్శి జిలాని, అంగన్వాడీ కార్యకర్త చాముండేశ్వరి, %ఖుఅఎ% కేదారేశ్వరి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# జగనన్న కాలనీలలో ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: సబ్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

భీమవరం, సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : పాలకోడేరు మండలం పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయంలో గృహ నిర్మాణాలు, వ్యవసాయం, ఉపాధి హామీ పనులు , ప్రభుత్వభవనాల నిర్మాణం, ఇరిగేషన్, సీజనల్ డిసీజెస్, శానిటేషన్లపై వివిధశాఖల అధికారులతో మంగళవారం సబ్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలకై డ్రిల్లింగ్ పనులు వేగవంతం చేయాలని ,నిర్మాణ పనులకు లెవిలింగ్ ఒకవైపు జరుగుతూనే, లెవిలింగ్ అవసరంలేని చోట పనులు జరగాలని సబ్ కలెక్టర్ అన్నారు. అన్నిగృహాలు బేస్మెంట్ స్థాయికి తీసుకు రావాలని, వ్యవసాయంపై సమీక్షిస్తూ వరినాట్లు పూర్తయినందున ఈ క్రాప్ బుకింగ్ నూరుశాతం జరగాలనీ ఆయన అన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలనీ ఎరువుల కొరత లేకుండా అవసరమైన నిల్వలను సిద్ధం చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవననిర్మాణాలు సమీక్షిస్తూ ఇప్పటికే పూర్తయిన భవనాలను ఆలస్యం చేయకుండా ప్రజా ప్రతినిధులతో ప్రారంభింపచేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలనీ ఆయనఅన్నారు. ఇరిగేషన్ పై సమీక్షిస్తూ సాగునీటి కొరత లేకుండా చూడాలని శివారు భూములకుకూడా సాగునీరు అందాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఫిర్యాదువస్తె అధికారులను బాధ్యులను చేస్తామని ఆయనఅన్నారు. వ్యాక్సినేషన్ పై సమీక్షిస్తూ ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయం చేసుకొని 18 సంవత్సరాలు పైబడిన వారికి వ్యాక్సినేషన్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులపై అధికారులు



అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటిని ఎప్పటికప్పుడు శుద్ధిచేసి స్వచ్ఛమైన తాగునీటిని రెండు పూటలు పుష్కలంగా అందించాలని సబ్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. మధుసూదనరావు, యం.పి.డి.వో ఏ.వి. అప్పారావు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# తూనికలు, కొలతల శాఖలో గత ఏడాదికి మించి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాం


**ఐదు నెలల్లోనే రూ. 6.59 కోట్ల స్టాంపింగ్ ఫీజులు**
**రూ.3.69 కోట్ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశాం**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 7: తూనికలు, కొలతల శాఖలో రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామని, గత ఏడాదితో పోల్చితే ఇదే సమయానికి రూ. 82 లక్షల 74 వేల 185 ల స్టాంపింగ్ ఫీజులను, రూ.7 లక్షల 70 వేల 900 ల కాంపౌండింగ్ ఫీజులను అధికంగా వసూలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో తూనికలు, కొలతల శాఖ పనితీరుపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరంలో గత ఐదు నెలల కాలంలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో రూ. 6 కోట్ల 59 లక్షల 39 వేల 550 ల స్టాంపింగ్ ఫీజు వసూలైందని చెప్పారు. గత ఏడాది ఇదే సమయానికి రూ. 5 కోట్ల 76 లక్షల 65 వేల 365 ల వసూళ్ళు జరిగాయన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రూ. 22 లక్షల 28 వేల 285 లు, విజయనగరం జిల్లాలో రూ .24 లక్షల 02 వేల 685 లు, విశాఖపట్నం జిల్లాలో రూ. 90 లక్షల 37 వేల 828 లు, తూర్పు గోదావరి జిల్లాలో రూ. 78 లక్షల 86 వేల 695 లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.42 లక్షల 93 వేల 060 లు, కృష్ణాజిల్లాలో రూ. 85 లక్షల 08 వేల 271 లు, గుంటూరు జిల్లాలో రూ. 58 లక్షల 40 వేల 895 లు, ప్రకాశం జిల్లాలో రూ.37 లక్షల 34 వేల 760 లు, నెల్లూరు జిల్లాలో రూ.42 లక్షల 88 వేల 480 లు, చిత్తూరు జిల్లాలో రూ.58 లక్షల 03 వేల 475 లు, వైఎస్సార్ కడప జిల్లాలో రూ.29 లక్షల 86 వేల 925 లు, అనంతపురం జిల్లాలో రూ.46 లక్షల 57 వేల 095 లు, కర్నూలు జిల్లాలో రూ.42 లక్షల 71 వేల 096 ల స్టాంపింగ్ ఫీజులు వసూలయ్యాయన్నారు. అలాగే 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఐదు నెలల కాలంలో రూ. 3 కోట్ల 69 లక్షల 62 వేల 500 ల కాంపౌండింగ్ ఫీజులు వసూలయ్యాయని తెలిపారు. గత ఏడాది ఇదే కాలంలో రూ. 3 కోట్ల 61 లక్షల 91 వేల 600 లు వసూలయ్యాయని చెప్పారు. కాగా శ్రీకాకుళం జిల్లాలో రూ.21 లక్షల 91 వేల 700 లు, విజయనగరం జిల్లాలో రూ. 17 లక్షల 64 వేల 100 లు, విశాఖపట్నం జిల్లాలో రూ.48 లక్షల 98 వేల 200 లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ.33 లక్షల 70 వేల 000 లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ. 25 లక్షల 67 వేల 500 లు, కృష్ణాజిల్లాలో రూ.38 లక్షల 57 వేల 300 లు, గుంటూరు జిల్లాలో రూ.37 లక్షల 57 వేల 400 లు, ప్రకాశం జిల్లాలో రూ.26 లక్షల 37 వేల 000 లు, నెల్లూరు జిల్లాలో రూ. 17 లక్షల 70 వేల 000 లు, చిత్తూరు జిల్లాలో రూ. 25 లక్షల 31 వేల 500 లు, వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 24 లక్షల 31 వేల 000 లు, అనంతపురం జిల్లాలో రూ. 25 లక్షల 77 వేల 800 లు, కర్నూలు జిల్లాలో రూ. 22 లక్షల 17 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులు వసూలయ్యాయని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# ప్రజారోగ్యం కోసం తీసుకున్న నిర్ణయంపై రాజకీయమా..?

రాజ్ భవన్ కు ఎందుకు వెళ్లాలో..?
గవర్నర్ ను ఎప్పుడు కలవాలో బీజేపీ నాయకులు తెలుసుకోవాలి
అన్ని కులాలు, మతాలు బాగుండాలన్నదే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం
గోబెల్స్ ప్రచారాలను మానుకోవాలి: మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా వ్యాప్తిని అరికట్టడానికి జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తుంటే కొందరు వ్యక్తులు, సంస్థలు ప్రభుత్వాన్ని అకారణంగా అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. బిజెపి, విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థలు రాష్ట్రంలో హిందూ సమాజానికి ముప్పు వచ్చినట్టు దుష్ప్రచారాన్ని సాగిస్తూ ప్రజల్ని భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కరోనా నిరోధక చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అన్ని ధార్మిక ఉత్సవాలు, కార్యక్రమాల మీద రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రంలోని అదే పార్టీ నాయకులు పెడచెవిన పెడుతున్న వింత పోకడలను ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే చూస్తున్నాం. వినాయక చవితి వేడుకలు చేసుకోవద్దన్నారంటూ రాష్ట్ర బీజేపీ నేతలు గవర్నర్ కు రిప్రెజెంటేషన్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. రాజ్ భవన్ కు ఎందుకు వెళ్లాలో, గవర్నర్ ను ఏ సందర్భంలో కలవాలో బీజేపీ నాయకులు ముందుగా తెలుసుకోవాలి. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ వినాయక చవితి వేడుకలను జరుపుకోమని చెప్పడం ఏవిధంగా తప్పు అవుతుందో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. అప్రమత్తంగా ఉండాలి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని, ప్రతి ఒక్క ప్రాణం కూడా విలువైనదేనని భావించే ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. స్కూల్స్ ప్రారంభించినా, ఆర్టీసీ బస్సులు తిప్పినా కోవిడ్ మార్గదర్శకాలకు లోబడే జరుగుతుంది. కేవలం రాజకీయ స్వార్థంతో సమాజాన్ని చీల్చాలనే దురుద్దేశంతోనే బీజేపీ నాయకులు గవర్నర్ ను కలిసినట్లుగా ఉంది. ఇలాంటి కుయుక్తులు, కుహనా ఆలోచనలలో బీజేపీ నాయకులు గవర్నర్ ను కలిసేందుకు వెళ్లడం బాధాకరం. రాజ్ భవన్ కు వెళ్లి మరీ రిప్రెజెంటేషన్ ఇవ్వడమంటే కేంద్ర హోం శాఖ జీవో రూపంలో ఇచ్చిన మార్గదర్శకాలను అవమానించడమే అవుతుంది. రాష్ట్రంలో హిందు దేవాలయాలపై దాడులు ఏ ప్రభుత్వంలో జరిగాయో, ఎవరి హయాంలో ఆలయాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారో కన్నా లక్ష్మీ నారాయణ తెలుసుకోవాలి. గత తెలుగుదేశం ప్రభుత్వం బీజేపీ భాగస్వామ్యంతో ఒక్క విజయవాడలోనే 50 పురాతన దేవాలయాలను కూల్చివేసింది నిజం కాదా..? నాడు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నది మీ బీజేపీ నాయకులు అని మర్చిపోయారా..? గోదావరి పుష్కరాల్లో 30 మంది అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయిన నాడు బయటకు వచ్చి మీరు ఎందుకు మాట్లాడలేకపోయారు..? తెలుగుదేశం చేసిన తప్పులలో భాగస్వామ్యులై హైందవ సమాజానికి తీరని ద్రోహం చేసిన మీకు.. హిందువుల మనోభావాల గూర్చి మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిది..? పైగా బహిరంగంగా పండుగలు జరుపుతామని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేందుకు సిద్ధమయ్యారు..? మీ రాజకీయ స్వార్థం కోసం ప్రజారోగ్యంతో ఆడుకునే హక్కు మీకు ఎవరిచ్చారు..? విభజనతో అన్యాయానికి గురైన ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా గూర్చి రాష్ట్ర బీజేపీ నాయకత్వం మాట్లాడదు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి, వెనుకబడిన జిల్లాలకు ఇవ్వవలసిన నిధుల గూర్చి ప్రస్తావన ఉండదు. బాధ్యత మరిచి రాష్ట్ర బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. అటువంటి మీకు రాష్ట్రం గూర్చి కానీ, రాష్ట్ర ప్రజల గూర్చి కానీ మాట్లాడే అర్హత లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాల వారిని తన మనుషులుగా, సోదరులుగా భావిస్తోంది. అందరి శ్రేయస్సును కోరే నియమ నిబంధనలను రూపొందిస్తోంది. కానీ బిజెపి, విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థల నాయకులు, కొందరు స్వామీజీలు కరోనా నిబంధనల్ని బూచీలుగా చూపెడుతూ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చ గొట్టి రాజకీయ లబ్ధిపొందాలనే దుర్బుద్ధితో కుట్రలు చేస్తున్నారు. గణేష్ ఉత్సవాల మీద నియంత్రణను ఎత్తి వేయాలని రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు బిశ్వభూషణ్ హరిచందన్ గారికి వినతి పత్రం ఇవ్వడం సమస్యను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడవద్దని బిజెపి, విశ్వహిందూ పరిషత్ నేతల్ని మరొక్కమారు హెచ్చరిస్తున్నాను. అన్ని మతాల వారిని, అన్ని పండుగలను సమానంగా చూస్తూ సుస్థిర పాలన అందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు విఘ్నాలు కలిగించవద్దని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

# ఉత్సవాలకేనా ఆంక్షలు?: కొల్లు రవీంద్ర




అమరావతి: గణేష్ ఉత్సవాల నిర్వహణకేనా కొవిడ్ నిబంధనలు? వైసీపీ నేతల సభలకు కరోనా నిబంధనలు లేవా? అని టీడీపీ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మత విద్వేషాలకు ఆజ్యం పోయడానికే సీఎం..వినాయకచవితి ఉత్సవాలపై ఆంక్షలు విధించారా? అని ప్రశ్నించారు. మద్యం దుకాణాలు తెరిపించినప్పుడు కొవిడ్ నిబంధనలు గుర్తురాలేదా అని అన్నారు. గణేష్ వేడుకలపై ఆంక్షలు విధించినప్పుడే సీఎం జగన్ వైఖరి అర్థమైందన్నారు. అంతర్వేది రథం దగ్ధం ఘటనలో ఎవరిపైనా చర్యలు తీసుకోలేదని కొల్లు రవీంద్ర విమర్శించారు.

# సెయింట్ ఆన్స్ కళాశాలలో 'అచీవర్స్ డే' వేడుకలు

వేటపాలెం,సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి చీరాలలో 'అచీవర్స్ డే' వేడుకలు విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా ఎస్పి శ్రీమతి మాలికా గార్గ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఆచార్యులు వెుయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ కరోనా సమయములో కూడా కళాశాల విద్యార్ధులు 70కి పైగా బహుళజాతి కంపెనీలలో 500కు పైగా మంచి వార్షిక వేతనాల ప్యాకేజిలతో ఉద్యోగ అవకాశాలను పొందటం చాలా ఆనందదాయకమైన విషయమన్నారు. విద్యార్ధులకు ఆన్ లైన్ పరీక్షలపై ట్రైనింగ్, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ను నిర్వహించటం, ఆధునిక టెక్నాలజిలపై అవగాహన కల్పించటంతో విజయం సాధ్యమైనదన్నారు. అనంతరం ముఖ్య అతిధి మాలికా గార్గ్ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ పలువురు విద్యార్ధులు ప్రముఖమల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు పొందటం హర్షించదగ్గ విషయమన్నారు. ఉద్యోగానికి తమ కుటుంబానికి సమ ప్రధాన్యత ఇవ్వాలన్నారు. సామాజిక జీవనము కూడా వ్యక్తిగత జీవనములో ఎంతోప్రాధాన్యత వహిస్తున్నదని, స్త్రీలు ఆర్ధిక, ఇతర విషయాలపై కుటుంబ వ్యక్తులపై ఆధారపడకుండా స్వయం నిర్ణయాలను తీసుకొని తమ కుటుంబం సరియైన మార్గంలో వ యం నించ టా నికి తోడ్పడాలన్నారు. ప్రతి వ్యక్తి తగు లక్ష్యాలను నిర్దేశించుకొని పాజిటివ్ థింకింగ్ తో లక్ష్య సాధనకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో 2021 సంవత్సరంలో ప్లేస్ మెంట్ ఆఫర్స్, ఇంటర్న్ షిప్, గేట్ ర్యాంకులు పొందిన కళాశాల విద్యార్ధులను ఎస్పి మాలికా గార్గ్ దుష్యాలువాతో సన్మానించి వెువెుంటో ను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధిని విద్యార్ధులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.




# హెచ్ ఆర్ సి సి ఐ ఏపీ చైర్మన్ నియామకం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ చైర్మన్ సింగమల వెంకట రమణయ్య గౌరవ అతిథిగా ఇన్కమ్ టాక్స్ మాజీ కమిషనర్ దేవి ప్రసాద్ ఐ ఆర్ ఎస్ పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ లైఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు వారు ఆంధ్రప్రదేశ్ చైర్మన్ గా మద్దూరి శ్రీనివాస రావు ని నియమించడం జరిగింది. జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలు మోసాలకు గురి కాకుండా చూసేలా, అవినీతి అక్రమాలు అరికట్టేందుకు హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ రోజు 4 వార్షికోత్సవ సభలో ప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ గా శ్రీనివాస రావు నియామక ఉత్తర్వులు జాతీయ అధ్యక్షులు సింగమల వెంకట రమణయ్య చేతుల మీదుగా జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాసరావు ని ప్రతి ఒక్కరూ ముందుండి నడిపించాలని కోరారు చిన్నతనం నుంచి కష్టపడే మనస్తత్వం కలిగిన నీతిగా నిజాయితీగా ఉంటూ నిక్కచ్చిగా మాట్లాడటం తను చేపట్టిన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తూ ఉండటం వంటి పనులు పలు అంశాలతో పాటు క్రమశిక్షణతో పాత్రికేయ విధినిర్వహణలో అంకితభావంతో పని చేయటం ప్రజల సమస్యల పై పూర్తి అవగాహన కలిగి ఉండడం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం జరిగింది అన్నారు.నూతనంగా నియమితులయిన మద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ చైర్మన్ నాపై ఎంతో నమ్మకంతో ఈ రాష్ట్ర బాధ్యతలు అప్పగించటం జరిగింది బాబాసాహెబ్ అంబేద్కర్ నెల్సన్ మండేలా మదర్ తెరిసా వంటి మహా మహానుభావుల ఆదర్శాలకు అనుగుణంగా నిరంతరం స్పందిస్తూ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేంతవరకు పట్టువదలకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేశిన నా హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కుటుంబ సభ్యులకు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి మన కుటుంబమంతా ఐక్యత తో పోరాడాలని కోరారు.





## అత్యుత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: కొన్ని వేల మంది విద్యార్థినీ విద్యార్థులు, అత్యున్నత ఉద్యోగాలు చేసే స్థాయికి ఎదిగేందుకు ప్రోత్సహించిన, పేద విద్యార్థులకు చేయూతఅందించిన, మహోన్నతవ్యక్తిత్వం కలిగిన అత్యుత్తమఉపాధ్యాయులు, కే వీరాంజనేయులు మాస్టారును, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పలుసంస్థల ప్రతినిధులు అనేక సన్మానాలు చేశారు.ప్రభుత్వం అందజేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కన్నా, ఆత్మీయతతో అభిమానిస్తూ,ఆయా సంస్థల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు చేసే సన్మానం, ఎంతో సంతృప్తినిస్తుందని, ఈ సందర్భంగా సీనియర్ యుటిఎఫ్ నాయకులు వీరాంజనేయులు తమ భావాన్ని వ్యక్తం చేశారు.విఠల్ నగర్ ఎస్ఏఆర్ఆర్ ఎం హైస్కూల్ హెడ్ మాస్టర్ గా, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు,పాఠశాల అభ్యున్నతికి, విద్యా భివృద్ధికి, వీరాంజనేయులు మాస్టర్ చేసిన,చేసే కృషి చీరాల ప్రజలకు ఎప్పటికీ చిరస్మరణీయమైనదే నని, నేటి తరం ఉపాధ్యాయులు వీరాంజనేయులు మాస్టారు సామాజిక సేవా దృక్పధాన్ని స్ఫూర్తి గా తీసుకోవాలని, పలువురు వక్తలు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక, రోటరీ క్లబ్ క్షీరపురి, లయన్స్ క్లబ్,తదితర పలు సంస్థలు, వీరాంజనేయులు మాస్టర్ను అత్యంత ఘనంగా సన్మానించాయి.

## మీడియాను గౌరవించటం బాధ్యత




జగ్గయ్యపేటసెప్టెంబర్7(ప్రజాపాలనప్రతినిధి)వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి వాసవీ క్లబ్ వారోత్సవాలలో భాగంగా సమాజమునకు మూల స్తంభాలలో ఒకటైన మీడియాను గౌరవించటం బాధ్యత గా భావించి పాత్రికేయులను సన్మానించడమైనది,రెండున్నర దశా బ్దాలుగా జగ్గయ్యపేటలో పాత్రికేయులు గా పనిచే స్తున్న , వాసవి క్లబ్ లలో వివిధ హోదాల్లో సేవలం దించి, వాసవి వనితా క్లబ్ జగ్గయ్యపేట వ్యవస్థాప కులైన మా క్లబ్ కు మార్గదర్శకులుగా అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వటం తో పాటు సేవా కా ర్యక్రమాలను సమాజానికి తెలియజేస్తున్న వాసవీ కపుల్స్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు లు, క్లబ్ గౌరవ సలహాదారులు శ్రీ కాకరపర్తి వెంకట రమేష్ (ఆంధ్రజ్యోతి), ఎదురుదాడి పత్రిక ఎడిటర్, విశాలాం ధ్ర పాత్రికేయులు మాశెట్టి రమేష్, మ్యాక్స్ న్యూస్ రి పోర్టర్, మన క్లబ్ వ్యవస్థాపకు లు ,గౌరవ అధ్యక్షులు కాకరపర్తి సోమేశ్వలరావు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు కొత్త కృష్ణారావు , జి నరేష్, కొప్పు సత్యనారాయణ, బైసా ని నాగేశ్వరరావు బలరాం తదితరులు పాల్గొన్నారు.

## వర్షపునీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలి: నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, ఐ.ఏ.ఎస్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ప్రస్తుతం సీజనల్ వ్యాధుల కాలం కావడంతో మరియు వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా చేపట్టాల్సిన పారిశుధ్య పనుల్లో జాప్యం లేకుండా, రహదారులు, ఖాళీస్థలాల్లో వర్షపునీరు నిల్వ లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. రోజువారీ పర్యటనలో భాగంగా మంగళవారం కమిషనర్ బందరురోడ్డు, ఏలూరు రోడ్డు, బెసెంట్ రోడ్డు, సిద్దార్ధ కాలేజి రోడ్డు, మదర్ థేరిసా జంక్షన్, పి.పి.క్లినిక్ రోడ్, మహానాడు రోడ్డు తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ప్రధానంగా పట్టణంలోని ఇళ్ల నడుమ ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగకుండా, వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కాల్వలు లేని కాలనీల్లో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, డ్రెయిన్స్ ద్వారా వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు డ్రెయిన్లను విస్తరించాలని ఆదేశించారు.అదే విధంగా జమ్మిచెట్టు సెంటర్ వద్ద సి సి రోడ్డు నిర్మాణానికి సంబందించి అంచనలు సిద్దం చేయాలన్నారు.పాలీక్లినిక్ రోడ్,పి బి .సిద్దార్ధ కాలేజి వద్ద కంపౌడ్ వాల్ తొలగించిన ప్రాంతములో డ్రెయిన్ నిర్మాణము విషయమై ఎల్%డ%టీ వారితో మాట్లాడి సత్వరమే పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. మహానాడు రోడ్డు, ఏలూరు రోడ్డు నుంచి గాంధీనగర్ వరకు డ్రైనేజ్ సమస్యలు లేకుండా తగిన మరమత్తులు చేపట్టుటకు అంచనా సిద్దం చేయమని అధికారులకు సూచించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖలకు సంబందించి క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం-108 కేజీల పులిహారతో తిరుప్పావడ



చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల అమరావారి వీధిలో ఉన్న శ్రీ లక్ష్మీ భవనం నందు, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతంని భక్తులు ఎంతో శ్రద్ధగా ఆలపించారు.అనంతరం 108 కేజీల పులిహోర తో నిర్వహించిన తిరుప్పావడ సేవ కార్యక్రమం, ప్రజలను భక్తిపారవశ్యంలో ముంచేత్తింది. చీతిరాల.యలమంద, వెంకటలక్ష్మి దంపతులు, సౌమ్య, సాయి శ్రీనివాస్ లు, కళ్యాణ మహోత్సవం, తిరుప్పావడ సేవ ల,ఉభయ దాతలుగా వ్యవహరించగా, శ్రీ లక్ష్మీ భవన సమాజ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దేవతా మూర్తులకు విశేష అలంకరణ చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమాన్ని కమిటీ అధ్యక్షులు వల్లంపట్ల శివసుబ్రమణ్యం, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి మేడా బాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పచ్చిపులుసు కృష్ణ ప్రసాదరావు, ఉప కార్యదర్శి నాగవరపు వెంకటేశ్వరరావు, ఉప కోశాధికారి వల్లంశెట్టి శ్యాం ప్రసాద్, కమిటీ సభ్యులు, హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వినాయక చవితి పండుగ పై ఆంక్షలు ఎత్తివేయండి: బిజెపి నాయకులు

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: వినాయక చవితి ఉత్సవాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, ఏ వి ధ ఎ ై న ఆంక్షలనువిధించరాదని, హిందువులు దశాబ్దాలుగా సాంప్రదాయ బద్ధంగా



జరుపుకొంటున్న తొలిపండుగ వినాయక చవితి ఉత్సవాలపై, రాష్ట్ర ప్రభుత్వం కరోనా బూచిని చూపిస్తు, ఆంక్షలను విధించడం అనేది, మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉందని, బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం వినాయక చవితిపై నిషేధం ఎత్తివేయాలని, భారతీయ జనతా పార్టీ చీరాల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ, సినిమా హాళ్ళకు, విద్యా సంస్తలకు, ప్రభుత్వ, ప్రైవేటు సమావేశాలకు, రాజకీయ ఊరేగింపులకు, ఇతర మతాలకు చెందిన పండుగలు, ఉత్సవాలకు అడ్డంకులు లేనప్పుడు కరోనా పేరుతో వినాయక చవితి ఉత్సవాలకు మాత్రమే, ఆంక్షలను విధించడమనేది హిందువుల పట్ల, హిందువుల మత విశ్వాసాలపట్ల వివక్షత చూపించడమేనని, వినాయక చవితి ఉత్సవాల పట్ల హిందువులకు గల సెంటిమెంట్లను గౌరవించి, వాటిని తగు జాగ్రత్తలతో నిర్వహించుకుంటూ, ఏవిధమైన ఆంక్షలు లేకుండ అనుమతినిస్తూ, అవసరమగు సహకారాన్ని అందించాలని ప్రభుత్వానికి బిజెపి తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మువ్వల వెంకటరమణరావు, శంకర్‌శెట్టి నాగేశ్వరరావు, అరవపల్లికుమార్, గుండపురాజు, నాశిన మణికుమార్, పింజల భరణిరావు, వారణాసి మల్లికార్జునరావు, మువ్వల రామచంద్రరావు,కాకర్ల వెంకటేశ్వరరావు, బిట్రాశ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల ఆసక్తినిపెంచే...విద్యార్థి విజ్ఞాన్ మంథన్:జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు



చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: స్కూలు విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంచేందుకు, జాతీయస్థాయిలో ప్రారంభించిన కార్యక్రమం... విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వీవీఎం) అని, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. దీనిద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంపొందిస్తున్నారని అన్నారు. సోమవారం ఉదయం ఒంగోలు డీఈఓ కార్యాలయంలో వీవీఎం కరపత్రాలు ఆవిష్కరించారు. ఆరోతరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం(11వ తరగతి) వరకు.. సైన్స్-అనుబంధ సబ్జెక్టుల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడమే వీవీఎం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ నేపథ్యంలో ఔత్సాహికులకు ఉపయోగపడేలా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ కార్యక్రమంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమం-లక్ష్యాలు వివరించారు. విద్యార్థుల్లో ప్యూర్ సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం.ప్రపంచ సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధిలో భారత కృషిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. వర్క్‌షాప్‌లు, ఇతర కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీయడం.సైన్స్‌లో ఉన్నతవిద్య చదివేలా విద్యార్థులను ప్రోత్సహించడం. ఇందులో భాగంగా మెంటార్లను అందుబాటులోకి తేవడం, విద్యార్థుల్లో సైన్స్ దృక్పథాన్ని పెంపొందించేందుకు పోటీ పరీక్షల నిర్వహణ, రాష్ట్ర, జాతీయస్థాయిలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానం. ఎంపికైన విద్యార్థులను దేశంలోని వివిధ రీసెర్చ్ డెవలప్‌మెంట్ సంస్థల సందర్శనలకు తీసుకెళ్లడం. వీవీఎం ప్రధానోద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సైన్స్ పరిశోధనా కేంద్రాలు, కేంద్రాల సందర్శన కీలకంగా నిలుస్తా యన్నారు. ఇందులో భాగంగా ప్రముఖ శాస్త్రవేత్తలతో మాట్లాడే అవకాశం విద్యార్థులకు దక్కుతుందని అన్నారు.కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి పాల్గొన్నారు.

## హెల్త్ వర్కర్స్ అందరూ ఫ్రంట్లైన్ వారియర్స్ యే - అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎంవి.రామారావు

### వైద్య ఆరోగ్య సిబ్బందికి, మాస్కులు శానిటైజర్ లు పంపిణీ




చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలు అందించిన హెల్త్ వర్కర్స్ అందరూ ఫ్రంట్లైన్ వారియర్స్ యే అని అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం వి రామారావు అన్నారు.చీరాల మండలం ఈపురుపాలెం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అసిస్ట్, ఆధ్వర్యంలో ఫెమి వారి సహకారంతో, ఎన్ -95 మాస్క్ లు, సర్జికల్ మాస్కులు, శానిటైజర్ స్టాండ్ లు, శానిటైజర్ లు, హ్యాండ్ వాష్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్, 77 మంది ఆశ వర్కర్లకు, 33 మంది ఏఎన్ఎంలకు, హాస్పిటల్ సిబ్బందికి అందజేయడం జరిగింది.ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఎంవి రామారావు పాల్గొన్నారు. హెల్త్ వర్కర్స్ ని ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి సహకారం అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అసిస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి, ఏరియా కోఆర్డినేటర్ దుర్గా రాణి తెలియజేశారు. పిహెచ్ సి వైద్యురాలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హిమని లు మాట్లాడుతూ, అసిస్ట్ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గుర్తించి, సహకారం అందించి, సిబ్బందికి మాస్కులు, ఇతర అత్యవసరమైన వైద్య పరికరాలు అందజేసినందుకు, కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహేష్ - త్రివిక్రమ్ హ్యాట్రిక్ ప్రాజెక్ట్ లేటెస్ట్ అప్డేట్..!

సూపర్ స్టార్ మహేష్ బాబు – డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో 11 ఏళ్ల తర్వాత హ్యాట్రిక్ మూవీ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. చ%బూవీదీ%28 కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. త్రివిక్రమ్ ఇటీవలే ఫైనల్ స్క్రిప్ట్ ని లాక్ చేసారని టాక్ నడుస్తోంది. ఇందులో మహేష్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటించనుంది. ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణులను కూడా ఇప్పటికే ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో మహేష్ నటించనున్న 28వ సినిమా గురించి ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మహేష్ బాబు ప్రస్తుతం 'సర్కారు వారి పాట' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. ఇటీవలే హైదరాబాద్ షెడ్యూల్ లో పాల్గొన్న మహేష్.. అక్టోబర్ చివరి నాటికి ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయాలని ప్లాన్ చేసుకున్నారట. ఈ క్రమంలో నవంబర్ నెలలో త్రివిక్రమ్ సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నారట. వచ్చే ఏప్రిల్ నాటికి ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసి 2022 ద్వితీయార్ధంలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారని తెలుస్తోంది. 'అతడు' 'ఖలేజా' వంటి క్లాసిక్స్ తర్వాత మహేష్ – త్రివిక్రమ్ కాంబోలో ఎలాంటి సినిమా రాబోతోందనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఇది యాక్షన్ జోనర్ లో డిఫరెంట్ డైమెన్షన్స్ లో ఉండే పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ అని చ%బూవీదీ%28 మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అన్నీ కుదిరితే పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేసే ఆలోచన ఉన్నట్లు నిర్మాత హింట్ ఇచ్చారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం సమకూర్చనున్నారు. మది సినిమాటోగ్రాఫర్ గా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేయనున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి మమత సమర్పణలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. మహేష్ బాబు – త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయిలో రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే మహేష్ నటిస్తున్న 'సర్కారు వారి పాట' చిత్రం 2022 సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. మరోవైపు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే – డైలాగ్స్ రాస్తున్న 'భీమ్లా నాయక్' సినిమా మహేష్ కు పోటీగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## విజయ్ దేవరకొండతో సినిమాపై క్లారిటీ ఇచ్చిన శివనిర్వాణ

హృదయాన్ని హత్తుకునేలా ప్రేమ కథా చిత్రాలు తీయడంలో యువ దర్శకుడు శివ నిర్వాణ తన మార్క్ చూపిస్తున్నాడు. 'నిన్నుకోరి' సినిమాతో అరంగేట్రం చేసిన ఈ దర్శకుడు తొలి చిత్రంతోనే ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా సినిమా తీశాడు. చాలా మంది దర్శకుల్లా రెండో సినిమా ఫెయిల్యూర్ ఇతడిని వెంటాడలేదు. రెండో చిత్రం 'మజిలీ'తోనూ శివ నిర్వాణ హిట్ కొట్టాడు. ఇప్పుడు ముచ్చటగా మూడో సినిమాతో రెడీ అయిపోయాడు. నాని హీరోగా 'టక్ జగదీష్' చిత్రాన్ని శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందించారు. ఈ చిత్రం ఈనెల 10న వినాయకచవితి సందర్భంగా అమెజాన్ ప్రైమ్ లో విడుదలవుతోంది. దీని తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా సినిమా చేయాల్సి ఉంది. అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ప్రస్తుతం ప్యాన్ ఇండియా స్థాయిలో 'లైగర్' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ లోకి విజయ్ ఎంట్రీ ఇస్తున్నాడట.. ఈ క్రమంలోనే మొత్తం ప్యాన్ ఇండియా మూవీలే చేయాలని.. కథలు కూడా యూనివర్స్ థీమ్ ఉన్నవే చేయాలని విజయ్ డిసైడ్ అయ్యాడట.. ఈ క్రమంలోనే శివ నిర్వాణతో చిత్రం ఆగిపోయినట్లు వార్తలొచ్చాయి. శివ చెప్పిన కథకు మార్పులు చేయమని అడిగితే చేయలేదని.. దీంతో సినిమా పట్టాలెక్కే అవకాశాలు లేవని రూమర్లు వినిపిస్తున్నాయి. ఇటు విజయ్ అటు శివ నుంచి కూడా ఈ సినిమా గురించి సంకేతాలు లేకపోవడంతో ఈ రూమర్లు నిజమే అనుకున్నారు. కానీ ఇప్పుడు శివ ఈ సినిమాపై పెదవి విప్పాడు. విజయ్ తో తన సినిమా తప్పకుండా ఉంటుందని క్లారిటీ ఇచ్చాడు. టక్ జగదీష్ ప్రమోషన్లలో భాగంగా మీడియాను కలిసిన అతను.. విజయ్ తో తన దర్శకత్వంలో సినిమా త్వరలోనే మొదలవుతుందన్నాడు. ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నట్టు శివ క్లారిటీ ఇచ్చాడు. లైగర్ మూవీ తర్వాత విజయ్ దేవరకొండతో శివ సినిమా ఉండొచ్చని సమాచారం. థమన్ తో గొడవలపై కూడా శివ స్పందించాడు. పాటలు బ్యాక్ గ్రౌండ్ అనుకునే ఇద్దరితో చేయించామని.. 'మజిలీ'కి గోపీ పాటలు ఇస్తే థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేశాడని శివ క్లారిటీ ఇచ్చాడు. ఈ ఫ్యామిలీ డ్రామాకు గోపీ సుందర్ ఆర్ఆర్ బాగుంటుందని అతడితో చేయించామని చెప్పుకొచ్చాడు.

## అల వైకుంఠపురములో హిందీ రీమేక్ అదీ సంగతి!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 2020 బ్లాక్ బస్టర్ హిట్ అల వైకుంఠపురములో బాలీవుడ్ లో రీమేకవుతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో కార్తీక్ ఆర్యన్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. తాజాగా హిందీ వెర్షన్ షూటింగ్ ప్రారంభం కాబోతోందని కార్తీక్ స్వయంగా హింట్ ఇచ్చాడు. దర్శకుడు రోహిత్ ధావన్ తో కలిసి కార్తీక్ ఓ ఫోటోని షేర్ చేసాడు. దీంతో అల వైకుంఠపురములో రీమేక్ సెట్స్ కెళుతోందని హింట్ అందింది. కార్తీక్ ఆర్యన్ వరుసగా కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లను కలిగి ఉన్నాడు. అల్లు అర్జున్ 2020 హిట్ చిత్రం అల వైకుంఠపురములో హిందీ రీమేక్ కోసం అతను దర్శకుడు రోహిత్ ధావన్ తో చేతులు కలిపారు. హిందీ రీమేక్ కు షెహజాదా అనే టైటిల్ ని పరిశీలిస్తున్నారని కథనాలొచ్చాయి. కార్తిక్ ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే సూచనలు గుప్పిస్తూ తాజాగా పోస్ట్ చేశారు. రోహిత్ ధావన్ తో కార్తీక్ ఒక ఫోటోని ఇన్ స్టాగ్రామ్ లో కిరీటం ఎమోటికాన్ ను క్యాప్షన్ గా పంచుకున్నాడు. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న ఏక్తా కపూర్ వ్యాఖ్యల విభాగంలో గుండె ఎమోటికాన్ తో వెల్ కం చెప్పారు. రోహిత్ ధావన్ చివరిసారిగా అతని సోదరుడు వరుణ్ ధావన్.. జాన్ అబ్రహం.. అక్షయ్ ఖన్నా.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నటించిన డిషూమ్ చిత్రానికి దర్శకత్వం వహించారు. కార్తీక్ ఆర్యన్ ప్రస్తుతం ఫ్రెడ్డీ అనే సినిమా చేస్తున్నాడు. అతను భూల్ భూలైయా 2.. ధమాకా.. కెప్టెన్ ఇండియా (హన్సల్ మెహతా) చిత్రాలతో బిజీ. సాజిద్ నదియాద్ వాలాతో ఇంకా పేరు పెట్టని చిత్రంలోనూ నటిస్తున్నాడు. కరణ్ జోహార్ దోస్తానా 2 నుంచి డిఫరెన్స్ వల్ల తప్పుకోవాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. కొంత షూట్ జరిగాక కార్తీక్ ని ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పించడం సంచలనమైంది.

## స్టార్ హీరో కాల్ చేస్తే గుర్తుపట్టలేకపోయాను: అవసరాల



త్రివిక్రమ్ .. కొరటాల .. అనిల్ రావిపూడి వంటి రచయితలు ఆ తరువాత మెగాఫోన్ పట్టేసి దర్శకులుగా మారిపోయారు. ఇక గొల్లపూడి .. తనికెళ్ల భరణి .. ఎల్బీ శ్రీరామ్ వంటి రచయితలు నటులుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో నటుడిగా .. రచయితగా .. దర్శకుడిగా కూడా అవసరాల శ్రీనివాస్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'నూటొక్క జిల్లాల అందగాడు'కి అన్ని ప్రాంతాల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ఆయన 'ఆలీతో సరదాగా' వేదిక ద్వారా తన కెరియర్ ముచ్చట్లు పంచుకున్నారు. "నేను పుట్టింది కాకినాడలో .. ఆ తరువాత నాన్న ఉద్యోగ రీత్య అనేక ప్రాంతాలకు తిరగవలసి వచ్చింది. అన్నయ్య యూఎస్ లో ఉంటాడు. నేను ఇండస్ట్రీకి వచ్చింది అక్కడి నుంచే. సినిమాల పట్ల ఇంట్రెస్ట్ తోనే నేను ఇక్కడికి వచ్చాను. 'అష్టా చెమ్మా' సినిమాలో అవకాశం రావడం .. ఆ సినిమా విజయావంతం కావడం జరిగింది. దాంతో నేను అక్కడ ఉద్యోగం మానేసి ఇక్కడికి వచ్చేశాను. సినిమాల్లో చేయడం .. తీయడం అంత తేలికైన విషయం కాదని నాకు చాలామంది చెప్పారు. కానీ ఆ మాటలు పట్టించుకోకుండా నేను రావడం జరిగింది. సినిమా అంటే ఉన్న ఇష్టం కారణంగానే అలా చేశాను. నేను 'అష్టా చెమ్మా' సినిమా చేసిన విషయం ఆ సినిమా ట్రైలర్ వచ్చేవరకూ ఇంట్లో వారికి తెలియదు. ఆ ట్రైలర్ చూడగానే 'ఇప్పుడు చేస్తే చేశావ్ గానీ .. ఇంకెప్పుడూ చేయకు' అని మా నాన్నగారు అన్నారు. సినిమాలు అందరికీ వర్కౌట్ అయ్యేవి కాదనే ఒక భయం ఆయనలో ఉండొచ్చు. నేను 'ఊహలు గుసగుసలాగే' తీసిన తరువాత ఆ సినిమా చూసి ఆయన మెచ్చుకున్నారు. చిన్నప్పుడు సినిమాలు ఎక్కువగా చూసేవాడిని. ఊహతెలిసిన తరువాత .. ఒక సినిమా వెనుక ఎంతమంది పని చేస్తారనేది అర్థమైంది. మొదట్లో ఆర్టిస్టు కావాలని ఉండేది. ఆ తరువాత ముళ్లపూడి వెంకటరమణగారు సినిమాలకి రాసే విధానం చూసిన తరువాత రచయితగా ప్రయాణం కొనసాగించాలని అనుకున్నాను. మధ్య మధ్యలో కెరియర్ పరంగా గ్యాపులు వచ్చాయిగానీ నటుడిగా .. రచయితగా .. దర్శకుడిగా పెద్ద కష్టాలు పడకుండానే అవకాశాలు వచ్చాయి. 'అష్టా చెమ్మా' సినిమా రిలీజ్ అయిన తరువాత నాకు ఒక కాల్ వచ్చింది. నేను ఆ సినిమాలో చాలా బాగా చేశానంటూ అవతల నుంచి ఒకతను మెచ్చుకుంటున్నారు.

అంతా మాట్లాడిన తరువాత మీ పేరు తెలుసుకోవచ్చునా సార్ అన్నాను. 'నన్ను రవితేజ అంటారండి' అన్నారాయన. నిజానికి ఆయన కాల్ చేస్తారని నేను అసలు ఊహించలేదు .. అందువలన గుర్తుపట్టలేకపోయాను అంటూ నవ్వేశారు.

## క్రేజీ బ్యూటీ సెకండ్ హీరోయిన్ గా అవసరమా?



సినిమా ఇండస్ట్రీలో స్టార్ డమ్ దక్కించుకునేందుకు చాలా కష్టపడాల్సి ఉంటుంది. హీరోయిన్స్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ప్రస్తుతం స్టార్స్ గా ఉన్న చాలా మంది హీరోయిన్స్ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. కాని కొందరికి మాత్రం అదృష్టం కొద్ది మొదటి లేదా రెండవ సినిమాతోనే స్టార్ డమ్ దక్కుతుంది. ఉప్పెన సినిమాతో కృతి శెట్టికి మొదటి సినిమాతోనే స్టార్ డమ్ దక్కింది. తెలుగు లో ఆమె ప్రస్తుతం క్రేజీ బ్యూటీ. యంగ్ హీరోలకు ఆమె మోస్ట్ వాంటెడ్ గా మారిపోయింది. రెండు పదుల వయసు లేకున్నా కూడా కోటికి పైగా పారితోషికంను ఈమె దక్కించుకుంటుంది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. కోటి అయినా పర్వాలేదు అంటూ పలువురు ఫిల్మ్ మేకర్స్ ఆమె కు అడ్వాన్స్ లు ఇచ్చేస్తున్నారట. ప్రస్తుతం తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా ఈమె జోరు కొనసాగుతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. తమిళంలో రెండు మూడు ఆఫర్లు ఈమె చెంతకు వచ్చాయట. తాజాగా తెలుగు లో ఈమె అల్లు అర్జున్ ఐకాన్ సినిమాలో ఆఫర్ దక్కించుకుంది అనే ప్రచారం జరుగుతోంది. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందబోతున్న ఐకాన్ సినిమాలో ఇప్పటికే పూజా హెగ్డేను హీరోయిన్ గా ఎంపిక చేశారు అనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. ఐకాన్ కథానుసారంగా మరో హీరోయిన్ కూడా అవసరం ఉంటుందట. అందుకే ఆ పాత్రకు గాను కృతి శెట్టిని ఎంపిక చేశారు అనేది టాక్. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఐకాన్ మరి కొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కనుక హీరోయిన్స్ విషయంలో తుది నిర్ణయం తీసుకునేందుకు చర్చలు జరుపుతున్నారట. పూజా హెగ్డే ఉన్న తర్వాత మరో హీరోయిన్ గా ఎవరు చేసినా కూడా పెద్దగా క్రేజ్ ఉండే అవకాశం లేదు. అంటే సెకండ్ హీరోయిన్ గా ప్రాముఖ్యత అంతంత మాత్రమే ఉంటుంది. అలాంటి అంతంత మాత్రం ప్రాముఖ్యత ఉన్న పాత్రను చేయాల్సిన అవసరం ఏంటీ అంటూ కృతి శెట్టిని కొందరు ప్రశ్నిస్తున్నారు. కృతి శెట్టి ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతున్న క్రేజీ బ్యూటీ. అలాంటి కృతికి సెకండ్ హీరోయిన్ పాత్రలు అవసరం లేదు. ఐకాన్ లో కాకుంటే ఆ తర్వాత ఎప్పుడైనా అల్లు అర్జున్ తో నటించే అవకాశం వస్తుంది. అప్పటి వరకు వెయిట్ చేయాలి కాని ఇప్పుడే అల్లు అర్జున్ తో సెకండ్ హీరోయిన్ గా నటించి తనకు తాను తన క్రేజ్ ను తగ్గించుకోవడం కరెక్ట్ కాదు అంటూ సోషల్ మీడియాలో కృతి శెట్టి అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రామ్ తో లింగు స్వామి దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్న కృతి శెట్టి ఇటీవలే బంగార్రాజు సినిమాలో చైతూకు జోడీగా ఎంపిక అయ్యింది. మరో రెండు మూడు ప్రాజెక్ట్ లు కూడా దాదాపుగా కన్ఫర్మ్ అయ్యాయి. ఇంత బిజీగా ఉన్న నువ్వు ఎందుకు సెకండ్ హీరోయిన్ గా చేయాలి అంటూ అభిమానులు ప్రశ్నించడం ఖాయం. కనుక కృతి శెట్టి ఐకాన్ లో సెకండ్ హీరోయిన్ గా చేయాలనే ఆలోచన ఉంటే మానుకోవడం మంచిది అంటూ సినీ విశ్లేషకులు కూడా సూచిస్తున్నారు. అసలు విషయం ఏంటీ అనేది చూడాలి. అసలు ఐకాన్ లో ఆమె ను సంప్రదించారా అనేది కూడా తెలియాల్సి ఉంది.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com